Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 185 | హైదరాబాద్ | శుక్రవారం 29 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## భారత్ ప్రగతి అద్భుతం

### ప్రధాని మోదీ రాకకోసం ఎదురు చూస్తున్నా

ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ వెల్లడి

కాన్‌బెర్రా, మే 28

భారత్ సాధిస్తున్న ఆర్థిక ప్రగతి ఇండోపసి ఫిక్ ప్రాంతానికి అద్భుత మైన అవకాశమని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంటోనీ ఆల్బనీస్ పేర్కొన్నా రు. భారత ప్రధాని మోదీకి మరోసారి ఆతిథ్యం ఇచ్చేందుకు తాను ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. -2లో



# సంక్షేమ చిట్టా.. ఒకేచోట

## సమగ్ర సంక్షేమ కార్డు రూపకల్పనకు సీఎం రేవంత్ ఆదేశం

- రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి వివరాలు అందుబాటులోకి..
- శాఖల వారీగా పథకాలు, లబ్ధిని స్పష్టంగా వివరించేలా డిజైన్
- లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలతో అనుసంధానం
- ప్రజల ఆరోగ్య ప్రొఫైల్ కూడా సంక్షేమ కార్డుతో లింక్

హైదరాబాద్, మే 28 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలోని పౌరులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండే విధంగా 'సమగ్ర సంక్షేమ కార్డు'(యూనిఫైడ్ కార్డ్)ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎవరికి, ఏయే ప్రభుత్వ శాఖల ద్వారా ఏయే సంక్షేమ పథకాల కింద ఎంత మేర లబ్ధి చేకూరుతోందో స్పష్టంగా తెలిసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. తక్షణమే ఇందుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని, అన్ని ప్రభుత్వ శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి గురువారం ఆయ న సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి

-2వ పేజీలో





## కాజీపేటలో ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ

### ఐదేళ్లలో 200 రైళ్లు..

- గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం
- ప్రతి రైలులో 20 కోచ్‌లు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని తెలిపారు.

హైదరాబాద్, మే 28 (ప్రజాతీర్పు)

కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూని ట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారుచేస్తుందన్నారు. వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. సాధారణంగా 300 కిలోమీటర్ల దూరంలోని రెండు స్టేషన్ల మధ్య ప్రయాణించే ఈ రైళ్లు పలు స్టేషన్లలో ఆగుతాయని తెలిపా రు. పట్టణాలు, నగరాల మధ్య పౌరుల ప్రయాణ సౌలభ్యం లక్ష్యంగా ప్రతి ట్రిప్పులో అనేక స్టాప్‌లుంటాయని, పట్టణాల్లో ఉన్నత విద్యను అభ్యసించే

-2వ పేజీలో



## అంతర్రాష్ట్ర జల వివాదాలకు తెరదించాలి

### సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి

- కెన్‌బెత్వా ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకోవచ్చు
- రాష్ట్రాలకు మోదీ సూచన

అంతర్రాష్ట్ర జల వివాదాలను సామ రస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పరస్పర సహకారం, సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా జల వివాదాలకు తెరదించాలని చెప్పారు. -2లో

# తడిసినా కొంటాం

## మద్దతు ధర చెల్లిస్తాం



- ధాన్యం తరలింపునకు ఇసుక లారీలు
- ఈ నెలాఖరులోగా కొనుగోళ్లు పూర్తి
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

యాదాద్రి, పెద్దపల్లి జిల్లాల్లో మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులతో కలిసి పర్యటన

అకాల వర్షానికి తడి సిన ధాన్యాన్ని కూడా మద్దతు ధర చెల్లిం చి, చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. పెద్దపల్లి, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి పర్యటించారు.

యాదగిరిగుట్ట, మే 28 (ప్రజాతీర్పు)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగ పల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సమీపంలోని రామాజిపేట వద్ద గల ప్రభుత్వ గోదాములో నిల్వ ఉంచిన ధాన్యపు నిల్వలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెద్దపల్లి, యాదాద్రి కలెక్టరేట్‌లలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 58 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ. 11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ఇంకా 15 నుంచి 17 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్

- మిగతా 2వ పేజీలో



## సిద్ధరామయ్య రాజీనామా

### కర్ణాటక ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత

- మంత్రులు, ఇతర నాయకులకు అల్పాహార విందు
- అధిష్టానం ఆదేశాల మేరకు మనస్ఫూర్తిగా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి
- రానున్న రెండేళ్లు డీకే శివకుమార్ సీఎంగా కొనసాగుతారని స్పష్టీకరణ

-2లో



## రైతు గోస చూడండి

### 80 శాతం ధాన్యం ఎక్కడ కొనుగోలు చేశారో చెప్పండి

- రేవంత్ సర్కార్ అబద్ధాలు చెబుతోంది
- రైతులను బాధపెట్టే ప్రభుత్వానికి అధికారంలో అర్హతే లేదు
- సారంగపూర్ సభలో బీజేఎల్పీ నేత ఏలేటి ఫైర్
- సీఎం పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిచే దమ్ము ఉందా?
- రాష్ట్రంలో ధాన్యం తూకం వేసే పరిస్థితి లేదన్న ఈటల
- ముగిసిన 'రైతు గోస బీజేపీ భరోసా' యాత్ర

-2లో

## 20 లక్షల ఇండ్లు కట్టి చూపండి

### ఇండ్లు నిర్మించిన తరువాతే ఓట్లడగాలి

- చాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా?
- ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టే చిట్కాలు మాకు తెలియవు
- బీసీ నేతలపై పేపర్లు విసిరికొట్టడం కూడా తెలియదు
- 420 హామీల మోసాన్ని ఎండకట్టకుండా వదిలిపెట్టబోమని స్పష్టీకరణ : బీఆర్‌ఎస్ నేత కేటీఆర్



20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతాం అని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించా లి.. అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలన్నారు. హైదరాబాద్ నగరంలో బీఆర్‌ఎస్ కంటే ఎక్కువ ఇండ్లు నిర్మిస్తామని, లేనట్లయితే వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన కేటీ ఆర్.. ప్రతి సవాల్ చేశారు. -2లో

# సిద్ధరామయ్య రాజీనామా

- అనంతరం లోక్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ సమర్పణ
- ఢిల్లీకి వేర్వేరుగా పయనమైన సిద్ధరామయ్య, డీకే శివకుమార్
- ప్రభుత్వ ఏర్పాటుపై నేడు స్పష్టత వచ్చే అవకాశం



**బెంగళూరు, మే 28**

కర్ణాటకలో అధికార మార్పిడికి అడ్డంకులు తొలగిపోయాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఆయన గురువారం మధ్యాహ్నం బెంగళూరులోని లోక్‌భవన్‌కు చేరుకున్నారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అందుబాటులో లేకపోవడంతో లోక్‌భవన్ ప్రత్యేక కార్యదర్శి ప్రభుశంకర్‌కు రాజీనామా లేఖను అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య వెంట ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఉన్నారు. శుక్రవారం సాయంత్రంలోగా గవర్నర్ లోక్‌భవన్‌కు తిరిగి వస్తారని, వీలైతే ఒకసారి వచ్చి రాజీనామా విషయాన్ని స్వయంగా గవర్నర్‌కు తెలియజేయాలని ప్రభుశంకర్ కోరారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ వ్యక్తిగత కారణాలతో అత్యవసరంగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు పయనమయ్యారు. బెంగళూరుకు తిరిగి వచ్చిన తర్వాత సిద్ధరామయ్య రాజీనామాను అధికారికంగా ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. రాజీనామా సమర్పించిన లోక్‌భవన్ నుంచి బయటకు వచ్చిన సిద్ధరామయ్యకు ఊహించని పరిణామం ఎదురయ్యింది. వందలాది మంది అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. రాజీనామా చేయవద్దని కోరారు. సిద్ధరామయ్య కారుకు అడ్డుతగిలారు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజీనామా సమర్పించిన అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. రాజ్యసభకు పంపిస్తామంటూ కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఆఫర్ వచ్చిందని తెలిపారు. తనకు జాతీయ రాజకీయాలపై ఆసక్తి లేదని వినమ్రంగా ఆ వినతిని తోసిపుచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కొనసాగుతానని, ప్రజలు తమకు ఐదేళ్లపాటు పదవీకాలం ఇచ్చారని, ఇంకా రెండేళ్ల కాలం మిగిలి ఉందని, అప్పటివరకు వారి కోసం కోసం పని చేయాల్సి ఉందని అధిష్టానానికి చెప్పినట్లు వెల్లడించారు. తనపై ఎలాంటి ఒత్తిడి లేదని, పార్టీ పెద్దల ఆదేశాల మేరకు మనస్ఫూర్తిగా రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. పార్టీ ఎమ్మెల్యేలు, హైకమాండ్ నిర్ణయం మేరకు నూతన ముఖ్యమంత్రి ఎంపిక జరుగుతుందన్నారు. రాజీనామా అనంతరం సిద్ధరామయ్య తన కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి రణదీప్ సూర్జేవాలాతోపాటు తన వర్గం మంత్రులు, నాయకులతో కలిసి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా ఈ విమానాన్ని రాజస్తాన్‌లోని జైపూర్‌లో ల్యాండ్ చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంఓ) ప్రకటించింది. తదుపరి సీఎం ఎంపికతోపాటు కేబినెట్ ఏర్పాటు గురించి అధిష్టానం పెద్దలతో మాట్లాడేందుకు సిద్ధరామయ్య ఢిల్లీకి పయనమైనట్లు సమాచారం. తన వర్గం ఎమ్మెల్యేలకు గరిష్ట సంఖ్యలో మంత్రి పదవులు ఇప్పించుకోవాలని ఆయన యోచిస్తున్నారు. సిద్ధరామయ్య శుక్రవారం ఢిల్లీకి చేరుకొనే అవకాశం ఉంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా మరో విమానంలో గురువారం రాత్రి ఢిల్లీకి బయలుదేరారు. శుక్రవారం ఢిల్లీలోనే మకాం వేయనున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత ఎన్నిక, కొత్త ప్రభుత్వ ఏర్పాటు, అధిష్టానం పెద్దలతో చర్చించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుపై శుక్రవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సీఎం పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యకు మద్దతుగా ఆయన అనుచరులు, అభిమానులు రాష్ట్రవ్యాప్తగా ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమ నాయకుడికి అనుకూలంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం వైఖరిపై మండిపడ్డారు. సిద్ధరామయ్యతో బలవంతంగా రాజీనామా చేయించారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే కురుబ సామాజిక వర్గం నాయకులు సైతం సిద్ధరామయ్య రాజీనామాను వ్యతిరేకిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. రాజీనామాను వెనక్కి తీసుకోవాలని, పదవిలో కొనసాగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల ప్రకారమే సిద్ధరామయ్య రాజీనామా చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. రాజీనామాకు ముందు సీఎం సిద్ధరామయ్య గురువారం ఉదయం సహచర మంత్రులకు తన అధికారిక నివాసం 'కావేరి'లో అల్పాహార విందు ఏర్పాటు చేశారు. సుమారు గంటన్నర పాటు ఈ కార్యక్రమం జరిగింది. ఇప్పటివరకు పాలనలో తనకు సహకరించిన మంత్రులకు సిద్ధరామయ్య ధన్యవాదాలు తెలియజేశారు. హైకమాండ్ ఆదేశాలను శిరసావహిస్తూ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పారు. రాజీనామాకు గల కారణాలను వివరించారు. 2023లో ప్రభుత్వ ఏర్పాటు సమయంలో జరిగిన అంతర్గత ఒప్పందంతోపాటు ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం అధిష్టానం సూచనల మేరకు రాజీనామా చేయాల్సి వస్తోందని స్పష్టంచేశారు. ఇకపైనా ప్రజలకు మంచి పాలన అందించాలని, సంక్షేమ పథకాలను సరిగ్గా అమలు చేయాలని సహచర మంత్రులకు సూచించారు. రానున్న రెండేళ్లు డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు అందరూ పూర్తి సహకారం అందించాలని సిద్ధరామయ్య కోరినట్లు తెలిసింది. ఈ అల్పాహార విందులో డీకే శివకుమార్ సైతం పాల్గొన్నారు. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు పక్కపక్కనే కూర్చొన్నారు.

# 20 లక్షల ఇండ్లు కట్టి చూపండి

**హైదరాబాద్, మే 28 (ప్రజాతీర్పు)**



సవాళ్లు చేయ డం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని విమర్శించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది.. స్వరాష్ట్రాన్ని సాధించాం, పేదల స్వగృహ స్వప్నాలను సాకారం చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించామని ఉద్ఘాటించారు. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత తమదని, రూ.70 వేలతో అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదని, తాము నిర్మించిన ఒక్కో గృహం 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానమని స్పష్టం చేశారు. దేశానికి నమూనాగా అందమైన పొదరిల్లను నిర్మించి చూపించామని, ఇటువంటి సాహసం చరిత్రలో ఎవ్వరూ చేయలేదని, 60 ఏళ్లు ఏలిన పార్టీలకు ఎన్న డూ ఇటువంటి ఆలోచన రాలేదన్నారు. మీకు చిత్తశుద్ధి, సత్తా ఉంటే అంతకు మించి హైదరాబాద్‌లో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాలని సవాల్ చేశారు. గృహనిర్మాణ యజ్ఞం చేసిన నిర్మాతలం తామైతే, గృహమేధ యాగం చేస్తున్న విధ్వంసకులు కాంగ్రెస్ నేతలని కేటీఆర్ మండిప డ్డారు. ఇటుకలు పేర్చి ఇళ్లు కట్టింది తామైతే, పేదల ఇళ్లపై బుల్డోజర్లు ఎక్కించి కూలగొడుతున్న క్రూరులు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీకెండ్‌లో ప్రజల ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్న మీరు.. పేదల ఇళ్లు కట్టడం గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రెండున్నర ఏళ్లలో హైద రాబాద్ నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని? పడగొట్టిన ఇళ్లు ఎన్ని? దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. దీపావళికి బాంబులు పేలుస్తామని చెప్పి తుస్సు మనిపించిన 'తుపేల్ మినిస్టర్', 'మిస్టర్ బాంబు లేటి' అంటూ పొంగులేటిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం, ఆత్మాభిమానంతో బతకడమే తమకు తెలుస ని కేటీఆర్ స్పష్టం చేశారు. మీలాగా కోహినూ రు హోటల్‌లో కాళ్లు పట్టుకొని, ఢిల్లీకి లొంగిపోయి కేసుల నుంచి తప్పించుకునే ఉపాయం తమకు తెలియదన్నారు. అడ్డదారుల్లో కొడుకు కంపెనీకి వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇప్పించుకునే కిటుకులు, అక్రమ క్రషర్లు నడుపుతూ ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టే చిట్కా లు తమకు తెలియవన్నారు. రెవెన్యూ శాఖను అడ్డుపెట్టుకొని భూ భారతిలో బ్లాక్ లిస్టులు, బ్లాక్‌మెయిల్ దందాలు చేసి దండుకోవడం, గూండాలను ఉసిగొల్పి సామాన్యులపై దౌర్జన్యాలు చేసి భూములను బుక్క పట్టడం తమకు తెలియవని స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల నేతల మీద అహంకారంతో పేపర్లు విసిరికొట్టడం కూడా తమకు తెలియదని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని ప్రగల్భా లు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టబోమని కేటీఆర్ తేల్చి చెప్పారు. ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్ల ఎగవేత ద్రోహాన్ని ప్రశ్నించకుండా విడిచిపెట్టబో మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రైతు గోస చూడండి

**సారంగపూర్, మే 28 (ప్రజాతీర్పు)**

రాష్ట్రంలో ఇప్పటివరకు 80 శాతం ధాన్యం సేకరించామని రేవంత్ సర్కారు అబద్ధాలు చెబుతోందని.. ఆ 80 శాతం ఎక్కడ కొనుగోలు చేశారో చెబుతారా? అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇంతటి అబద్ధాలకోరు సర్కారును గతంలో ఎక్కడా చూడలేదని ధ్వజమెత్తారు. గాలిమోటార్లలో గాలి తిరుగుడు తిరిగి చెప్పడం కాదు.. గ్రామాల్లో రైతు గోస చూడాలని, పండించిన పంటలు అమ్ముకోలేక రైతులు పడుతున్న అవస్థలు చూడాలని డిమాండ్ చేశారు. రైతులను గోసపెట్టి, బాధపెట్టే ఈ ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేనేలేదని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎం పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవగలవా? అని ప్రశ్నించారు. ఒకవేళ గెలిచి చూపిస్తే తాను జీవితాంతం రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ చేపట్టిన 'రైతుగోసబీజేపీ భరోసా' యాత్ర తొలి విడత నిర్మల్ జిల్లా సారంగపూర్‌లో గురువారం ముగిసింది. అంతకుముందు ఏలేటి, ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు బీజేపీ ప్రజా ప్రతినిధుల బృందం మార్కెట్‌యార్డులో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించింది. రైతుల సమస్యలను తెలుసుకుంది. ఆ తర్వాత సాయంత్రం మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఏలేటి మాట్లాడారు. 'గన్నీ బ్యాగులు కొనుగోలు చేసి, హమాలీ ఖర్చులు, లారీ ఖర్చులు తామే భరించి పండించిన పంటలను విక్రయించుకునేందుకు రైతులు పడుతున్న బాధలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? కనిపిస్తే కాంగ్రెస్ మంత్రులు, నాయకులు ఏం చేస్తున్నారో చెప్పాలి. బీజేపీ చేసే రైతు భరోసా కార్యక్రమానికి భయపడి అక్కడక్కడా కొన్ని లారీలు, గన్నీబ్యాగులు సమకూర్చడం కాదు.. రైతులు పండించిన ప్రతి గింజను ఎలాంటి అదనపు ఖర్చులు లేకుండా కొనుగోలు చేయాలి..' అని ఏలేటి డిమాండ్ చేశారు. రైతులే గన్నీ బ్యాగులు కొనుగోలు చేసి, హమాలీ డబ్బులు అదనంగా చెల్లించి, లారీలు సైతం తామే నమకూర్చుకునేందుకు ముందుకు వస్తున్నా మార్కెట్లలో ధాన్యం తూకం వేసే పరిస్థితి లేదని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. రైతాంగానికి ఇలాంటి దుర్భర పరిస్థితులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. 'మూడు నెలల క్రితమే పంట చేతికి వస్తోంది.. ఆల్ పార్టీ మీటింగ్ పెడతారా..మీకు మీరే కొనుగోళ్ల విషయంలో నిర్ణయం తీసుకుంటారా?.. అని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను సంప్రదించాం. ఆ సమయంలో మాకు తెలువదా.. మేము ఎలా కొనాలో మీరు చెప్పాలా.. అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దురహంకారానికి ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు చేస్తున్న ఆందోళనలే నిదర్శనం..' అని ఈటల ధ్వజమెత్తారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు వారిని ఏవిధంగా పట్టించుకుంటోందో చెప్పాలన్నారు. రైతులకు గన్నీ బ్యాగులు, హమాలీ, లారీల ఖర్చులు తిరిగి ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు కంట కన్నీరు పెట్టించే ఈ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడతారని అన్నారు. రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. ఎమ్మెల్యేలు రామారావుపటేల్, పాయల శంకర్, పాల్వాయి హరీష్ మాట్లాడుతూ.. రైతులను క్షోభపెడితే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని అన్నారు. రైతు కన్నీరు కారిస్తే ఆ ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని అన్నారు. బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. నిర్మల్: ఏలేటి, ఈటలతోపాటు ఎమ్మెల్యేలు వెంకటరమణరెడ్డి, రామారావు పటేల్, రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య తదితరులతో కూడిన బృందం నిర్మల్ జిల్లాలో పర్యటించింది. కడెం మండలం పెద్దూరుతండా, ఖానాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డు, మామడ మండలం పొన్కల్, సోన్, దిలావర్‌పూర్ మండల కేంద్రాల్లోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. మామడ మండల కేంద్రం, పొన్కల్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో నెల నుంచి ధాన్యం కుప్పలు ఇలాగే ఉంటున్నా ఎందుకు కొనుగోలు చేయడం లేదని మహేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా సంబంధిత అధికారిని ప్రశ్నించారు. రైతుల నుంచి చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. తడుస్తున్న ధాన్యాన్ని చూస్తున్న రైతుల కళ్లల్లో నీళ్లు వస్తున్నాయని, వాళ్లను చూస్తుంటే తమకూ కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని అన్నారు.

# సంక్షేమ చిట్టా.. ఒకేచోట

(మొదటి పేజీ తరువాయి)

తదితరులతో సమీక్ష నిర్వహించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని చెప్పారు. అసలైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరతాయని అన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం కూడా సులభమవుతుందన్నారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఒకే సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని సీఎం సూచించారు. సాంకేతికతపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని ఆదేశించారు. ఈ కార్డులో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా తదితర పథకాల వివరాలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్డుకు అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చే అంశంపైనా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను ఈ కార్డుకు అనుసంధానించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా లింక్ చేయాలన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా కార్డు ఉండాలని స్పష్టం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను సీఎం ఆదేశించారు. ఇందులో ప్రధానంగా ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలన్నారు. ఎక్కడైనా మరణ ధ్రువీకరణ పత్రం జారీ అయితే, అక్కడి నుంచి ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, దాని ఆధారంగా వెంటనే చర్యలు తీసుకోగలగాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్టులు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని చెప్పారు.

# కాజీపేటలో ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు, ఆరోగ్య, ఉద్యోగ అవసరాల కోసం సామాన్య ప్రజలకు కూడా ఈ రైళ్లు సౌల్యంగా ఉంటుందన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్‌సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లుంటాయని, వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతామన్నారు. ఈ రైళ్లు గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించినట్లు చెప్పారు. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుందని తెలిపారు. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారుచేస్తున్నామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రైల్వే శాఖ భారీ సంఖ్యలో ఈ రైళ్లను నడపడం ద్వారా దేశంలో పర్యావరణహిత, కాలుష్య రహిత సాధనాల సామర్థ్యం పెరుగుతుందన్నారు.

# తడిసినా కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

మిల్లులకు తరలిస్తామని తెలిపారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వబోమన్నారు. చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇసుక రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. యాదాద్రి జిల్లా పర్యటనలో ఎమ్మెల్యేలు కుంభం అనిల్ రెడ్డి, వేముల వీరేశం, సామేలు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్ పాల్గొన్నారు. పెద్దపల్లిలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు. ఈసారి రైతుల ఆశించిన స్థాయిలో పంటల దిగుబడులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పంట దిగుబడులను ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం సేకరిస్తూ నగదును వారి ఖాతాలలో వెంటనే జమ చేస్తుందన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30% అధికంగా జరుగుతున్నాయి. ఇప్పటివర కు 58 లక్షల టన్నుల ధాన్యాన్ని కొని 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించాం. 15 నుంచి 17 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వమే భరిస్తుంది. రైతులకు మాత్రం నష్టం జరగనివ్వబోం. డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమ లు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించాం.

# భారత్ ప్రగతి అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

కాన్‌బెర్రాలోని పార్లమెంట్‌లో గురువారం ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు ఎదగనుందన్నారు. 2022లో కుదిరిన ఆర్థిక సహకారం, వాణిజ్య ఒప్పందంతో రెండు దేశాల వాణి జ్య సంబంధాలు గణనీయంగా పెరిగా యన్నారు. 1991లో పర్యాటకుడిగా భారత్ వెళ్లిన తాను, ప్రధానిగా రెండు పర్యాయాలు భారత్ సందర్శించినట్లు చెప్పారు. భారత్‌ను దగ్గర్నుంచి పరిశీలించాలనుకునే వారిక బస్సు, రైలు ప్రయాణం ఉత్తమమని సలహాఇచ్చారు. 'అదొక అద్భుతమైన అనుభవం. ప్రజల ఆప్యాయత చూసేందుకు చక్కని అవకాశం'అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ చివరిసారిగా 2023లో ఆస్ట్రేలియాలో పర్యటించారు.

## అంతర్రాష్ట్ర జల వివాదాలకు తెరదించాలి

**న్యూఢిల్లీ, మే 28 (ప్రజాతీర్పు)**

ఈ విషయంలో కెన్‌బెత్వా లింక్ ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకోవచ్చని సూచించారు. బుధవారం సాయంత్రం జరిగిన 51వ 'ప్రగతి'సమావేశానికి ప్రధాని మోదీ నేతృత్వం వహించారు. తొమ్మిది రాష్ట్రాల్లో రైల్వేలు, విద్యుత్, రహదారుల అనుసంధానానికి సంబంధించిన రూ.30 వేల కోట్ల విలువైన ఏడు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పురోగతిని సమీక్షించారు. ప్రాజెక్టుల్లో జాప్యం జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రాజెక్టుల అమల్లో జాప్యం వల్ల ఖర్చు పెరగడమే కాకుండా, అవసరమైన సౌకర్యాలను పౌరులు సకాలంలో పొందలేకపోతున్నారని వెల్లడించారు. బుధవారం జరిగిన ఈ భేటీ గురించి మోదీ గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. 'ప్రగతి'సమావేశంలో ఓడరేవులు, స్వచ్ఛ భారత్ మిషన్ 2.0, ఇతర సామాజిక రంగాల పథకాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర జల వివాదాలను పరిష్కరించుకొనే విషయంలో కెన్‌బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు ఒక నమూనాగా నిలవాలని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దీర్ఘకాలిక నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం, సమర్థవంతమైన నీటిపారుదల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు.. పోలీసులకు కృతజ్ఞతలు

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.28**



కీసర సర్కిల్,మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా,కాప్రా మండలం,జవహార్‌నగర్ పరిధిలో బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.(28-05-2026, బుధవారం) వివిధ ఈద్గాహ్‌లలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నమాజ్ నిర్వహించారు.వెంకటేశ్వర కాలనీలో షేక్ అహ్మద్,వికలాంగుల కాలనీలో సయ్యద్ ముబషీర్,ఎండి మొయినుద్దీన్,సయ్యద్ సైద్,అంబేద్కర్ నగర్‌లో షేక్ అహ్మద్ భాష,ఎండి నూరుద్దీన్,మల్కారంలో ఎండి షాబుద్దీన్,ఫరానగర్‌లో కరం ఖాన్,అరుంధతి నగర్‌లో షేక్ సుల్తాన్,వైఎస్సార్ నగర్‌లో ఎండి జావీద్,ఎండి హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎండి పాషామియా,కార్యదర్శి కాలేష,ఎండి వహీద్, మహమ్మద్ షఫీ,షేక్ హబీబ్,అహీమ్ ఖాన్, టీ మస్తాన్,మహమ్మద్ సోహెల్,మహమ్మద్ మోహిత్,మొహమ్మద్ అజీమ్,ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగ సందర్భంగా సమస్త మానవాళికి శాంతి చేకూరాలని,అల్లాహ్ ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన పోలీస్ శాఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులకు ‘పే స్కేల్’ ఇవ్వాలి:

- బాదవత్ చంటి డిమాండ్
- అర్చకుల, భక్తుల సమస్యలను పరిష్కరించకుంటే హిందూ సంఘాలతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తాం

**(పగడాల రామారావు. ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి )మే 28**

గార్ల స్థానిక మండల పరిధి మర్రిగూడెంలో వెలసిన. కలియుగ వైకుంఠ దేవుడు, ఏజెన్సీ ప్రాంత ప్రజల ఇలవేల్పు, భక్తుల కష్టాలను వేటాడి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ శ్రీ వేట వేంకటేశ్వర స్వామి దేవాలయం పట్ల దేవాదాయ శాఖ (ఎండోమెంట్) వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ప్రముఖ నాయకులు బాదవత్ చంటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయ అర్చకులు, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండోమెంట్ అధికారులను తీవ్రస్థాయిలో నిలదీశారు. ఈ సందర్భంగా బాదవత్ చంటి మాట్లాడుతూ అర్చకులకు న్యాయమైన పే స్కేల్ ఇవ్వాలి,అడవి ప్రాంతంలో వెలసిన స్వామివారికి ఎన్నో ఏళ్లుగా ధూపదీప నైవేద్యాలు అందిస్తున్న అర్చకులను దేవాదాయ శాఖ ఆదుకోవడంలో విఫలమైంది. ఆలయాన్ని ఎండోమెంట్ లో చేసుకున్న నాటి నుండి అర్చకులకు నెలకు కేవలం ?5,000 మాత్రమే జీతంగా ఇస్తున్నారు. స్వామివారి నిత్య నైవేద్యం, దీపారాధనల కొరకు నెలకు కేవలం ?2,000 ఇస్తున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇదే చాలీచాలని వేతనాలతో అర్చక కుటుంబాలు దుర్భర జీవితాన్ని వెళ్లదీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ ఆలయాన్ని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకొని, అర్చకులకు వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ‘పే స్కేల్’ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎండోమెంట్ శాఖ ఆలయ బాధ్యతల నుండి తప్పుకోవాలన్నారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలి: ఎంతో మహిమాన్వితమైన ఈ ఏజెన్సీ ఆలయానికి నిత్యం వందలాది మంది భక్తులు వస్తుంటారని, కానీ దేవాదాయ శాఖ భక్తులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. అర్చకులకు న్యాయమైన వేతనాలు ఇవ్వకుండా, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కాలయాపన చేస్తే ఊరుకునేది లేదు. దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలి. లేని పక్షంలో భక్తులుహిందూ సంఘాల నాయకులను ఏకం చేసి, పోరాటాన్ని ఉధృతం చేస్తాం."అన్నారు.

## పలు బాగిత కుటుంబాలను పరామర్శించిన ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) మే 28**



ఈరోజు నిర్మల్ జిల్లా మొదలవు నియోజక వర్గంలోని తాను మండలం ఎలువద్ గ్రామానికి చెందిన లక్ష్మీబాయి% వసంతరావు , మరియు % వెంకట్రావు పవర్ , సుజాత ఇపిత్వార్ , అదేవిధంగా పైసా మండలం బోరిగం గ్రామానికి చెందిన అనూష బాయ్ , మరియు కుబీర్ మండలం, కుంభీ గ్రామానికి చెందిన పార్వతి బాయ్, ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న. ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా కుటుంబ సభ్యుల కు మనోధైర్యాన్ని అందువలన జరిగింది. ఆయనతోపాటు నాయకులు ప్రజా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# సర్వే డేటాపై వివాదం


- లేని సౌకర్యాలను ఉన్నట్లుగా నమోదు చేయాలంటూ ఒత్తిడి?
- రామగుండంలో ఎన్యుమరేటర్ల ఆవేదన
- విచారణ చేపట్టాలని ప్రజాసంఘాల డిమాండ్

**గోదావరిఖని, మే 28,( ప్రజా తీర్పు)**

రామగుండం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియపై వివాదం నెలకొంది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను నమోదు చేయాల్సిన ఎన్యుమరేటర్లపై, కొన్ని సౌకర్యాలను “ఉన్నట్లుగా” నమోదు చేయాలని అధికారుల నుంచి ఒత్తిడి వస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్యుమరేటర్లు చెబుతున్న వివరాల ప్రకారం.. కొన్ని ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకులు లేకపోయినా ఉన్నట్లుగా, మిషన్ భగీరథ లేదా మున్సిపల్ నీటి కనెక్షన్లు అందుబాటులో లేకపోయినా కనెక్షన్లు ఉన్నట్లుగా నమోదు చేయాలని సూచనలు వస్తున్నాయని సమాచారం. దీంతో సర్వే విశ్వసనీయతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### ఒత్తిడిలో సిబ్బంది

“వాస్తవ వివరాలకంటే సూచించిన విధంగానే డేటా నమోదు చేయాలి” అంటూ హెచ్చరికలు వస్తున్నాయని




ఎన్యుమరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. పనిష్మెంట్ భయంతో సిబ్బంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని సమాచారం. సర్వేలు ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక వసతుల పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు కీలకంగా భావిస్తారు. అలాంటి ప్రక్రియలో తప్పుడు వివరాలు నమోదు అయితే భవిష్యత్ ప్రణాళికలపై ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ప్రజల్లో ఆందోళన

మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంకా తాగునీరు, పారిశుధ్యం, మురుగు కాల్వల సమస్యలు కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వాస్తవాలను నమోదు చేయకపోతే సమస్యలు ప్రభుత్వ దృష్టికి వెళ్లకుండా పోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది.

### ఉన్నతాధికారుల జోక్యం కోరుతూ...

ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఎన్యుమరేటర్లపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై నిజమైన సమాచారం ప్రభుత్వానికి చేరితేనే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




## పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలి

### ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాల జీవో కాపీలు దగ్ధం

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 28**

గార్ల. వాస్తవ సాగు ఖర్చుల ప్రకారం కేంద్ర ప్రభుత్వం పంటలకు కనీసం మద్దతు ధర ప్రకటించాలని ఏఐకేఎంఎస్ అఖిల భారత రైతుల సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి సక్రు అన్నారు గురువారంఎస్ కే యం ,ఏఐకేఎంఎస్ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాల జీవో కాపీని చాపల మార్కెట్ యందు చిన్న కిష్టాపురం గ్రామాలలో దగ్ధం చేయడం జరిగింది అనంతరం జి.సక్రు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 20 26. 27 సంవత్సరానికి పంటలకు నామమాత్రపు ధరలు పెంచి చేతులు దులుపుకుందని కేంద్రం పెంచిన ధరలు రైతన్న మోసం చేసే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు భారత రైతాంగ చేసిన పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నేటికీ అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల పెద్ద ఎత్తున రైతాంగంతో ఆందోళన చేయవలసి వస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ముళ్ళ రంగారావు మండల అధ్యక్షులు సహాయ కార్యదర్శి మాలోతు మానియా సూత్రపు మనోహర్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు ఇర్రి రవి బి మంగీలాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు:

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...
- ఈద్గా ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 28.**

బక్రీద్ ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జగిత్యాల,కోరుట్ల లో గల పలు ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లావ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# ఆలోచన మార్చుకుందాం... జీవితాన్ని గెలుచుకుందాం!

ఈ విశాల విశ్వంలో మానవ జీవితం ఒక అద్భుతమైన ప్రయాణం. అయితే, ఈ ప్రయాణం ఎప్పుడూ పూలబాట కాదు. ముళ్లబాటలు, ఎగుడుదిగుడులు, ఊహించని మలుపులు ఇందులో సహజం. జీవితంలో మనం ఎదుర్కొనే సవాళ్లు, కష్టాలు, అపజయాలు ఇవన్నీ మనల్ని తోసిపుచ్చడానికి లేదా క్రుంగదీయడానికి వచ్చినవి కావు. సరిగ్గా గమనిస్తే, అవి మనల్ని మరింత అందంగా మలిచి, పదును పెట్టి, భవిష్యత్తు వైపు మరింత బలంగా అడుగులు వేసేందుకు ప్రకృతి మనకు ప్రసాదించే అమూల్యమైన అవకాశాలు. ఈ పరమార్థాన్ని మనస్సారా అర్థం చేసుకుని, ప్రతికూలతలను అనుకూలతలుగా మార్చుకున్న మనిషే నిజమైన ఆనందానికి, విజయానికి అర్హుడు. సంతోషం సగం బలం అన్న మన పెద్దల మాట ఊరికే వచ్చినది కాదు. అది వేల సంవత్సరాల మానవ అనుభవం నుండి, నిరంతర జీవన మథనం నుండి వడగట్టిన పరమ సత్యం.సానుకూల దృక్పథం (పాజిటివ్ థింకింగ్) అంటే కష్టాలను చూడకుండా కళ్ళు మూసుకోవడం కాదు. కంటిముందు కటిక చీకటి ఉన్నా, ఎక్కడో ఒకచోట వెలుగు రేఖ రాకపోతుందా అనే ఆశతో ముందుకు అడుగేయగలిగే ధైర్యం. సమస్యలు ఎదురైనప్పుడు నాకే ఎందుకు ఇలా జరిగింది? అని రోదిస్తూ కాలం వృథా చేసే బదులు, ఇకపై నేను ఏం చేయాలి? దీని నుండి ఏ పాఠం నేర్చుకోవాలి? అని ఆలోచించే పరిపక్వత. ఇది పుట్టుకతోనే అందరికీ వచ్చే అద్భుత వరం కాదు; ప్రతిరోజూ మనం చేసే ఆలోచనలు, అభ్యాసం ద్వారా పెంపొందించుకునే ఒక అద్భుతమైన జీవన నైపుణ్యం. మన ఆలోచనలే మన జీవితానికి బీజాలు. సానుకూల ఆలోచన విత్తినచోట సంతోషం పుష్పిస్తుంది, సఫలత ఫలిస్తుంది.ఆధునిక విజ్ఞాన శాస్త్రం మరియు వైద్య పరిశోధనలు కూడా ఈ విషయాన్ని బల్లగుద్ది మరీ చెప్తున్నాయి. సంతోషంగా, ఉల్లాసంగా ఉండే వ్యక్తులు తమ ఉద్యోగాల్లో లేదా వ్యాపారాల్లో 31 శాతం అధిక ఉత్పాదకతను (ృతీశీఙబష్ఱఙఱ్వ) కనబరుస్తారని తేలింది. అంతేకాదు, వారు క్లిష్టమైన సమస్యలకు ఇతరులకంటే మూడు రెట్లు వేగంగా, వినూత్నంగా పరిష్కారాలు కనుగొనగలరు. హృదయ సంబంధ వ్యాధులు, రక్తపోటు (బీపీ), మానసిక ఒత్తిడి వంటి ఆధునిక రుగ్మతల బారిన పడే అవకాశం వీరికి చాలా తక్కువని అనేక అంతర్జాతీయ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. మన మెదడు ఆనందంగా, ప్రశాంతంగా ఉన్నప్పుడు ఎండార్ఫిన్స్ , సెరటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి మన శరీర రోగనిరోధక శక్తిని అద్భుతంగా పెంచుతాయి. అంటే, సంతోషం అనేది కేవలం ఒక మానసిక స్థితి మాత్రమే కాదు; అది మన శారీరక ఆరోగ్యానికి శ్రీరామరక్ష వంటి ఒక బలమైన కవచం. మన దైనందిన జీవితంలో సానుకూల దృక్పథాన్ని ఒక అలవాటుగా మార్చుకోవడానికి ఈ క్రింది పదిహేను సూత్రాలు ఎంతో దోహదపడతాయి. ప్రతి ఉదయం కళ్ళు తెరవగానే ఈ అందమైన జీవితాన్ని ఇచ్చినందుకు ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పడం అలవాటు చేసుకోండి. జీవితంలో సాధించే ప్రతి చిన్న విజయాన్ని మనస్సారా ఆస్వాదించండి, సంబ్రమించుకోండి. ప్రతి సమస్యలోనూ దాగి ఉన్న ఒక సరికొత్త అవకాశాన్ని వెతికి పట్టుకునే మానసిక అలవాటును పెంచుకోండి. ఎప్పుడూ నిరాశ నిస్పృహలను నింపే ప్రతికూల వ్యక్తులకు, వారి మాటలకు వీలైనంత దూరంగా ఉండండి. ప్రతిరోజూ ఎవరికైనా ఒక చిన్న మంచి పని లేదా సహాయం చేయడం ద్వారా వచ్చే తృప్తిని అనుభవించండి. ధ్యానం, యోగా లేదా ప్రాణాయామం ద్వారా మనస్సును ఎల్లప్పుడూ ప్రశాంతపర్చుకోండి. మహనీయుల జీవిత చరిత్రలు, స్ఫూర్తిదాయకమైన పుస్తకాలు చదవడం ద్వారా మీ జ్ఞానాన్ని నిరంతరం వికసింపజేసుకోండి. మనస్సుపై ఆహార ప్రభావం ఉంటుంది కాబట్టి, సాత్విక మరియు పోషకవిలువలున్న ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వండి.ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా నడకను అలవాటు చేసుకోండి, ఇది ఉత్సాహాన్ని ఇస్తుంది. మనస్సారా నవ్వడం మరియు ఇతరులను నవ్వించడం ద్వారా చుట్టూ ఉన్న వాతావరణాన్ని తేలిక పరచండి. గడిచిపోయిన చేదు జ్ఞాపకాలను తలచుకుంటూ ప్రస్తుత క్షణాన్ని వృథా చేసుకోకండి. సంగీతం, పెయింటింగ్ లేదా తోటపని వంటి మీకు నచ్చిన ఒక అభిరుచికి (ఒశీఎఎఎ) సమయం కేటాయించండి. మిమ్మల్ని ఇతరులతో పోల్చుకుని అశాంతికి గురికావద్దు. మీ ప్రయాణం మీదే.ఇతరులు చేసిన తప్పులను క్షమించడం నేర్చుకోండి, అది మీ మనస్సుకు భారం తగ్గిస్తుంది.ఏ పరిస్థితి ఎదురైనా నేను దీనిని అధిగమించగలను అనే నమ్మకాన్ని గుండెల్లో నింపుకోండి.మహాత్మా గాంధీ, బి.ఆర్. అంబేద్కర్,



అబ్దుల్ కలాం వంటి మహనీయులు అత్యంత కష్టమైన, అవమానకరమైన పరిస్థితుల్లో కూడా తమ సానుకూల దృక్పథాన్ని ఎన్నడూ కోల్పోలేదు. గాంధీజీ తన సుదీర్ఘ జైలు జీవితాన్ని విసిగిపోవడానికి కాకుండా, అద్భుతమైన ఆత్మపరిశీలనకు, గ్రంథ పఠనానికి ఒక అవకాశంగా మలచుకున్నారు. అలాగే, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం గారు తన బాల్యంలోని పేదరికాన్ని ఒక శాపంగా భావించలేదు, తనలోని శాస్త్రీయ కుతూహలాన్ని మరింత పదునుపెట్టే ఒక ఉలిగా దానిని మార్చుకున్నారు. వీరందరి జీవితాల్లో ఒక్క విషయం స్పష్టంగా ఉమ్మడిగా కనిపిస్తుంది కష్టం వచ్చినప్పుడు వారు నాకే ఎందుకు? అని ఏడవలేదు, నేను ఇప్పుడు ఏం చేయాలి? అని కార్యోన్ముఖులయ్యారు. తెలుగు సంస్కృతిలో, సాహిత్య చరిత్రలో కూడా ఈ జీవన జ్ఞానం లోతుగా వేళ్ళూనుకుని ఉంది. ఓర్పే ఓటమిని గెలుపుగా మారుస్తుంది అని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారు. కష్టే ఫలి అన్న నానుడి మన పూర్వుల శ్రమతత్వాన్ని, ఆశావాదాన్ని ప్రతిఫలిస్తుంది. మన అమరకావ్యాలైన రామాయణం, మహాభారతాలు కూడా ఈ సత్యాన్నే బోధిస్తాయి. శ్రీరాముడు సకల వైభవాలు వదిలి అడవికి వెళ్ళినా ధర్మమార్గాన్ని, చిరునవ్వును వదలలేదు, ధర్మరాజు జూదంలో సర్వస్వం కోల్పోయి వనవాసానికి వెళ్లినా మనోధైర్యంతో, స్థితప్రజ్ఞతతో కాలపరీక్షను తట్టుకున్నాడు. కష్టం అనేది ఒక పాఠశాల లాంటిది అందులో చదివి, పరీక్షలు పాసైనవారే జీవితంలో నిజమైన పట్టభద్రులు (గ్రాడ్యుయేట్స్) అవుతారు.నేటి ఆధునిక, వేగవంతమైన ప్రపంచంలో ఉద్యోగ ఒత్తిడి, ఆర్థిక సంక్షోభాలు, అనారోగ్యం, కుటుంబ వివాదాలు, సామాజిక మాధ్యమాల ఒత్తిడి ఇవన్నీ మన మనశ్శాంతిని దెబ్బతీసే ప్రమాదకర శక్తులుగా మారాయి. అయితే, ఇవేవీ మనల్ని శాశ్వతంగా ఓడించలేవు మనం వాటిని అనుమతిస్తే తప్ప! ఎందుకంటే, ఏ బాహ్య పరిస్థితికైనా మనం ఎలా స్పందించాలి (=వంజూశీఅంవ) అనేది పూర్తిగా మన చేతుల్లోనే ఉంటుంది. అదే అసలైన స్వేచ్ఛ ఆ స్వేచ్ఛను, అంతర్గత శక్తిని గుర్తెరగడమే సానుకూల దృక్పథం యొక్క మొదటి మెట్టు. సానుకూల దృక్పథం అనేది కేవలం ఒక నమ్మకం మాత్రమే కాదు, దానికి బలమైన వైజ్ఞానిక ఆధారం ఉంది. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, ఆనందంగా ఉండే వ్యక్తులు తమ పనుల్లో 31% అధిక ఉత్పాదకతను, అత్యుత్తమ పనితీరును కనబరుస్తారు. నిరంతరం సానుకూలంగా ఆలోచించడం వల్ల శరీర రోగనిరోధక శక్తి ఏకంగా 50% వరకు పెరుగుతుంది, తద్వారా వారు ఇతరులకంటే సగటున 7 సంవత్సరాలు ఎక్కువ కాలం జీవిస్తారు. అంతేకాదు, ప్రతిరోజూ కృతజ్ఞతా భావాన్ని అభ్యసించేవారిలో నిద్ర నాణ్యత అద్భుతంగా మెరుగై, ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. వీటన్నింటికీ మించి, మన మెదడుకు ఉన్న న్యూరోప్లాస్టిసిటీ అనే ప్రత్యేక లక్షణం కారణంగా, నిరంతర సాధన మరియు అభ్యాసం ద్వారా ఎవరైనా సరే సానుకూలతను తమ సొంతం చేసుకోగలరని విజ్ఞాన శాస్త్రం స్పష్టం చేస్తోంది.మనస్తత్వవేత్త మార్టిన్ సెలిగ్మాన్ ప్రతిపాదించిన పాజిటివ్ సైకాలజీ (ృశీంఱ్‌ఱఙవ ూంyషష్ట్రశీశీశ్రీశీస్త్రy) సిద్ధాంతం ప్రకారం సంతోషం అంటే కేవలం కష్టాలు లేకపోవడం కాదు, అది ఒక అర్థవంతమైన లక్ష్యం వైపు నిరంతరం ముందుకు సాగడం. జీవితానికి ఒక నిర్దిష్టమైన ఉద్దేశ్యం, గమ్యం ఉందని భావించేవారు, అది లేనివారికంటే చాలా సంతోషంగా ఉంటారని అంతర్జాతీయ అధ్యయనాలు నిర్ధారిస్తున్నాయి. అందుకే మన పూర్వీకులు ధ్యేయం ఉంటే జీవితానికి అర్థం ఉంటుంది అని ప్రబోధించారు. ఈ సానుకూల మానసిక వికాసాన్ని చిన్నతనం నుండే, అంటే పిల్లలను పెంచేటప్పుడే నేర్పించడం అత్యంత కీలకం. పిల్లలు ఏదైనా పోటీలో లేదా పరీక్షలో అపజయం పాలైనప్పుడు నువ్వు ఓడిపోయావు, పనికిరావు అని ఈసడించుకునే బదులు, పర్వాలేదు, ఈసారి నువ్వు మరింత అనుభవం సంపాదించావు, తదుపరి సారి తప్పక గెలుస్తావు అని మనస్ఫూర్తిగా ప్రోత్సహించాలి. దీనివల్ల వారి మెదడులో సానుకూల ఆలోచనా విధానం బలంగా నాటుకుంటుంది. ఈ విధంగా ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరిగిన పిల్లలు పెద్దయిన తర్వాత జీవితంలో ఎలాంటి ఆటంకాలు, సవాళ్లు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని నిలబడగలరు. కార్యాలయాల్లో, కుటుంబాల్లో, సమాజంలో ఎక్కడైనా సరే, సానుకూల దృక్పథం ఉన్న వ్యక్తి ఒక వెలుతురు కిరణం లాంటివాడు. అతని లేదా ఆమె ఉనికి, మాట్లాడే మాటలు చుట్టూ ఉన్నవారిలో కొత్త ఉత్తేజాన్ని, శక్తిని నింపుతాయి. అందుకే మేనేజ్‌మెంట్ నిపుణులు చెబుతుంటారు ఉత్తమ నాయకుడు అంటే కేవలం ఆదేశాలు ఇచ్చేవాడు కాదు, తన బృందంలో సానుకూలతను, ఆత్మవిశ్వాసాన్ని ప్రచోదనం చేయగలవాడు అని. నిరాశ అనేది ఒక అంటువ్యాధిలా వేగంగా వ్యాపిస్తే, ఆశ, నమ్మకం కూడా అంతే వేగంగా చుట్టుపక్కల వారికి వ్యాపిస్తాయి. ఆ ఆశకు, నమ్మకానికి మూలకేంద్రం అవ్వడమే ప్రతి బాధ్యతాయుతమైన వ్యక్తి యొక్క ప్రథమ కర్తవ్యం.చివరగా ఒక మాట సంతోషం, ఆనందం అనేవి మార్కెట్లో కొనుక్కోవడానికో లేదా ఎక్కడో వెతుక్కోవడానికో దొరికే వస్తువులు కావు. అవి మనలోనే, మన అంతరాత్మలోనే దాగి ఉన్నాయి. కష్టాలు వచ్చినప్పుడు ఇది కూడా తాత్కాలికమే, గడిచిపోతుంది అన్న మానసిక స్థిరత్వం, ఓటమి ఎదురైనప్పుడు ఇందులో నాకు ఒక మంచి పాఠముంది అని స్వీకరించే వివేకం, ఎలాంటి క్లిష్ట పరిస్థితిలోనైనా సరే నేను మళ్ళీ పడిలేచిన కెరటంలా లేస్తాను అన్న తిరుగులేని ఆత్మవిశ్వాసమే సానుకూల దృక్పథపు నిజమైన స్వరూపాలు. ఈ అద్భుతమైన మూడు లక్షణాలను సొంతం చేసుకున్న వ్యక్తి, తన జీవిత యాత్రలో ఎన్ని తుఫానులు ఎదురైనా సుఖంగా, సార్థకంగా, విజయవంతంగా ముందుకు సాగగలడు. ఎందుకంటే సంతోషం నిజంగానే సగం బలం, మిగిలిన సగం బలాన్ని అది తానే తీసుకువస్తుంది!

**డా .సూర్యదేవర రామకృష్ణ ,**
**9490754169**

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో జువ్వాడి చొక్కారావుకు ఘన నివాళి

- నిరాడంబర రాజకీయ నాయకుడు చొక్కారావు
- కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్
- జువ్వాడి చొక్కారావు ఆశయాలు నేటి తరానికి ఆదర్శం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 28

మాజీ ఎంపీ, మాజీ మంత్రి, తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ స్వర్గీయ జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా గురువారం నగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముందుగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు హాజరై, స్వర్గీయ జువ్వాడి చొక్కారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చొక్కారావు సర్కిల్ వద్ద కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు వీర దేవేందర్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని చొక్కారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి చొక్కారావు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎంపీగా పని చేసిన రోజుల్లో వారు ఢిల్లీ వరకు కూడా రైళ్లలో బస్సులలో ప్రయాణిస్తూ నిరాడంబర జీవితం కొనసాగించడంతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఢిల్లీ పెద్దల ముందు గళం విప్పి వారు వేసిన ప్రణాళికలు నేడు మన కళ్ళ ముందు సాక్ష్యాలుగా కనబడుతున్నాయి ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తూ రాజకీయ జీవితాన్ని కొనసాగించిన ఆయన ఆశయాలను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి పడిశెట్టి భూమయ్య వంగల విద్యాసాగర్ కుంభాల రాజు కుమార్ మాదాసు శ్రీనివాస్ గడప శ్రీనివాస్ పెంట శేఖర్ శ్రీరాముల రమేష్ మార్క రాజు ఖలీల్ కూన దామోదర్ సిరిపురం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయా కలయిక...

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 28.

గురువారం అల్లిపూర్ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అనంతరం పద్మశాలి సంఘం కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలే చంద్ర శేఖర్,మాజీ ఎంపిటిసి మోర వెంకటేష్ సంఘం అధ్యక్షులు వేముల సతీష్, ఉపాధ్యక్షులు సిరిపురం నందు, మల్లేశం కార్యదర్శి మోర శివ, మరియు సంఘ నామాని లక్ష్మీ నరసయ్య, అనుమల్ల రాజ్ కుమార్, నామని శేఖర్, అనుమల్ల సతీష్ తదితరులు.



## రైతులను మోసగిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం

ఎల్లారెడ్డిపేట, మే 28 (ప్రజా తీర్పు)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుల కోసం రైతు గోస బిజెపి భరోసా అనే కార్యక్రమం పేరుతో రైతులను మోసం చేస్తూ వారికి నష్టాలను కలిగిస్తూ రైతుల పట్ల ప్రేమ నటిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆలోచించి రైతులకు లాభం కలిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఆరోజు పంజాబ్ హర్యానా రైతులు తిరగబడి ఏడాది కాలం పాటు నిరసనలు వ్యక్తం చేసిన విధంగా మళ్లీ అలాంటి కాలం రాకుండా బిజెపి ప్రభుత్వం బుద్ధి మార్చుకోవాలని అన్నారు.రైస్ మిల్లులలో బియ్యం సేకరణలో జాప్యం కారణంగా మిల్లర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మన రాష్ట్రం ప్రభుత్వం నుండి 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాల్సింది పోయి కేవలం 44 వేల మెట్రిక్ టన్నులు దాన్యం మాత్రమే సేకరణ చేస్తుంది అన్నారు.రైతులకు యూరియా సరఫరా చేసేది కూడా కేంద్ర ప్రభుత్వమే ఆ వైఫల్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అంట గడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చోద్యం చూడడం జరుగుతుందని అన్నారు ఇలా బీజేపీ కేంద్ర ప్రభుత్వం రైతులకు మోసం చేస్తూనే రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ రైతు గోస బిజెపి భరోసా అని అంటూ రైతులపై ప్రేమ చూపెడుతున్నట్లు కపట నాటకం ఆడుతున్నారు. ఈ మోసపూరిత బిజెపి కేంద్ర ప్రభుత్వం గురించి రైతులందరూ గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి డైరెక్టర్ మేండే శ్రీనివాస్ తదితరు లు ఉన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం..

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 28

రాష్ట్రంలోని ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా హాకు చెందిన పలువురు ఆశ వర్కర్లు గురువారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని మంత్రి తెలిపారు. దశలవారీగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి ఆశ వర్కర్లకు హామీ ఇచ్చారు.



## జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో వడదెబ్బ పైన అవగాహన కార్యక్రమం

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 28

మంచిర్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బెల్లంపల్లి చౌరస్తాలో వడదెబ్బ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన మరియు పొగాక వాడకం వలన వచ్చే అనార్థాల పైన అవగాహన కలిగించడం జరిగినది ఆర్టీసీ బస్టాండ్లో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మధ్యాహ్నం తర్వాత అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని బస్టాండ్ లో వెళుతున్న ప్రయాణికులు నీరు తాగుతూ ఉండాలని ప్రతి ఒక్కరూ నీటి బాటిల్ దగ్గర ఉంచుకోవాలని గరిష్ట ఉష్ణోగ్రతకు పెరుగుతున్నందున పిల్లలు వృద్దులు గర్భవతులు తొందరగా వడదెబ్బ కావడం జరుగుతుంది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు జాగ్రత్తలు తీసుకోవాలని మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తెలియజేయడం జరిగినది అదేవిధంగా మన ఇండ్లలో ఉండే వృద్దులు వేడి వల్ల వచ్చే అలసటకు మరియు పిల్లలు పెద్దలు బయట ఎండలో పనిచేసేవారు ఓఆర్ఎస్ ను అందుబాటులో ఉంచుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో శ్రీమతి భారతి ఆర్టీసీ సమన్వయకర్త మరియు డిపి రావు భీమయ్య జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఎపిడి మాలజిస్ట్ శ్రీ సుమన్ ప్రజలు పాల్గొన్నారు బెల్లంపల్లి చౌరస్తాలో స్వచ్ఛంద సంస్థ అంది స్తున్న మజ్జిగ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కలిగించడం జరిగినది పోస్టర్లు కరపత్రంలను పంపించడం జరిగినది తల తిరగడం వికారం తీవ్ర అలసట తలనొప్పి జ్వరము లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు అదేవిధంగా వారి అందుబాటులో ఉంచుకోవాలని నీటిని తాగుతూ ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది.



## ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

- మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ.7 కోట్లు కేటాయించాం..
- ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అడ్లూరి..

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 28

రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ఈద్గా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ముస్లింల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ. 7కోట్లు కేటాయించినట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతి, యువకులు స్వయం ఉపాధి పొందడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురి నియోజకవర్గంలో 10వ తరగతి, ఇంటర్ పూర్తి అయిన యువతి, యువకుల స్వయం ఉపాధి కోసం రూ. 2 లక్షల రుణాలు బ్యాంకు ద్వారా ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఆసక్తి కలిగి న యువతి, యువకులు రుణాలు పొంది స్వయం ఉపాధి పొందాలని మంత్రి అడ్లూరి కోరారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూవీ రాష్ట్ర కార్యదర్శిగా ఎల్తూరి శంకర్

(వి.వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 28



తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టీయూవీ) రాష్ట్ర కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీకి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఎల్తూరి శంకర్,నియమితులయ్యారు. ఈ మేరకు టీయూవీ వ్యవస్థాపక చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్‌లు గురువారం ఆయనకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ప్రభుత్వపరంగా వారికి లభించాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూడటమే సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే, గతంలో ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాడేందుకే తెలంగాణ ఉద్యమకారుల వేదికను ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే సంస్థను మరింత బలోపేతం చేసేందుకు, యాక్టివ్‌గా పనిచేస్తున్న ఎల్తూరి శంకర్ ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన టీయూవీ రాష్ట్ర అధిష్ఠానానికి ఎల్తూరి శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం, సంస్థ బలోపేతం కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## నందమూరి తారకరామారావు జయంతి వేదకులు

బాజిరుపల్లి మే 28 ( ప్రజాతీర్పు )

కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో బదుర్పల్లి చౌరస్తాలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంతు రెడ్డి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా లైఫ్ లైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సారెడ్డి భూపతి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మన్నే రాజు, కాంగ్రెస్ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కమ్మ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ




### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు

మంథని, మే 28 (ప్రజాతీర్పు)

మంథని పట్టణంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, రాబోయే పార్టీ కార్యక్రమాలు, గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత బలపర్చే అంశాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అదేవిధంగా మంథని నియోజకవర్గ బూత్ స్థాయి ప్రతినిధులు మరియు పార్టీ తరఫున నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విధి విధానాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి ప్రతినిధుల బాధ్యతలు, ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, తప్పుల సవరణ, డూప్లికేట్ మరియు అనర్హ ఓట్ల గుర్తింపు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు–చేర్పులు, తొలగింపులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటింటి పరిశీలన సమయంలో ప్రతినిధులు పాటించాల్సిన విధానాలపై కూడా చర్చించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని దుద్దిల్ల శ్రీను బాబు సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయడంలో ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అలాగే ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలంగాణ పై విషం కక్కుతున్న తెలుగుదేశం...

మాజీ మంత్రి BRS పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ...

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 28.



టీడీపీ నాయకుడు బక్కని నరసింహులు ఒక తెలంగాణ బిడ్డ అయి ఉండి తెలంగాణ పదం డిక్షనరీలో లేదనడం టిడిపి అహంకార పూరిత చర్యలకు నిదర్శనం అని మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ టిడిపి అధినాయకుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జీర్ణించుకోలేకపోతున్నారు. తెలంగాణ పట్ల టీడీపీ కి ఉన్న అక్కసు వెళ్లగక్కుతున్నారు.. నరసింహులు వ్యాఖ్యలు టీడీపీ కి సంబంధం లేకుంటే తక్షణమే చంద్ర బాబు నాయుడు ఖండించాలి. ఇంతవరకు నరసింహులు వ్యాఖ్యలను ఖండించకపోవటంతో ఆయన వ్యాఖ్యలను చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలుగా భావించాల్సి వస్తుంది. తెలంగాణ ఉద్యమాల గడ్డ..నైజంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి.. నక్సల్ బరి ఉద్యమానికి ప్రతీక.. తెలంగాణ ఉద్యమం కోసం తన పదవిని త్యాగం చేసి, ఉద్యమ పార్టీ నెలకొల్పి, దేశంలో అన్ని పార్టీలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ఒప్పించి, రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ దక్కుతుంది.

# ఈనెల 30, 31న బిజెపి శ్రేణులకు శిక్షణ

- ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,
- ముగింపు కు కేంద్ర మంత్రి బండి సంజయ్
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 28**



పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్( కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల శిక్షణ) తరగతులు ఈనెల 30, 31 న నిర్వహించనున్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వేదికగా రెండు రోజులపాటు శిక్షణ తరగతులను ఘనంగా నిర్వహించడానికి , నిర్వహణ నిమిత్తం వివిధ విభాగాలకు సంబంధించి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో, శిక్షణా తరగతులకు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ . భారతీయ జనతా పార్టీ సంస్థా గత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి, పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు సిద్ధాంతపరమైన అవగాహన కల్పించేందుకు పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణా మహా అభియాన్ ( శిక్షణ కార్యక్రమం) దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం , అంత్యోదయ (చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమం ) సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం, పార్టీ కార్యకర్తలకు బూత్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సోషల్ మీడియా , సంస్థాగత బాధ్యతలపై శిక్షణ అందించడంతోపాటు కార్యకర్తల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవా భావాన్ని పెంపొందించే దిశలో, పార్టీ విస్తరణ కోసం కరీంనగర్ జిల్లాలో ఈనెల 30,31 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ముగింపు ( సమారోప్) కు కేంద్ర మంత్రి బండి సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ అపేక్షితులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ సంచలన సమితి ప్రముఖ్ గుజ్జ శ్రీనివాస్ కార్యక్రమ ప్రముఖ్ కళ్యెం వాసుదేవ రెడ్డి వ్యవస్థ ప్రముఖ్ ఇనకొండ నాగేశ్వర్ రెడ్డి, సహ ప్రముక్ చింతం శ్రీనివాస్ వివిధ విభాగాలకు సంబంధించిన ప్రముక్ లు, ప్రబంధకులు బోంతల కళ్యాణ్ చంద్ర సుగుర్తి జగదీశ్వర చారి కనుమల్ల గణపతి దండు కొమురయ్య, రంగు భాస్కరాచారి పుష్పాల రఘు అడిచేర్ల రాజు బండ రమణ రెడ్డి గుంజేటి శివకుమార్ పైడిపల్లి శ్రీనివాస్ రామిడి మహేందర్ రెడ్డి బుట్ట శ్రీనివాస్ మావురపు సంపత్ వేల్పుల ఓదెలు గడ్డం అరుణ్ గొట్టిముక్కల తిరుపతి రెడ్డి కన్నం సాయి అలివేలు సమ్మిరెడ్డి దాసరి రమణారెడ్డి కనుగంటి మధుకర్ రెడ్డి దూలం కిరణ్ గుర్రాల వెంకటరెడ్డి బోనాల మోహన్ తనకు సాయి అన్నాజీ వినీత్ కుమార్ ప్రఫుల్ జి వినోద్ కదార్ల విమల్ కుమార్ జయంత్ కాల్వ శ్రీనివాస్ వి ప్రవీణ్ రాపాక ప్రవీణ్ కొట్టాల శ్రీనివాస్ జక్కోజు అనిల్ కుమార్ బూడిద అశోక్ రమేష్ అందేశేఖర్ దుర్శెట్టి అజయ్ దురిశెట్టి రమేష్ ఎర్రోజు లక్ష్మణ్ సంఘ నరేష్ చల్లూరి శ్రీధర్ బుర్ర శ్రీనివాస్ జాడి రాజు ప్రదీప్ రెడ్డి రవీందర్ యాదవ్ ఆకుల అనిల్ జంగ సునీల్ రెడ్డి పి కృష్ణ కిషోర్ కొయ్యడ శ్రీనివాస్ గొల్లపల్లి మల్లేశం పబ్బ తిరుపతి కసాడి సంపత్ సుగుణాకర్ సంతోష్ లతోపాటు మహిళా విభాగానికి సంబంధించి గుర్రాల నిర్మలారెడ్డి చొప్పరి జయ శ్రీ ఆవుల కీర్తి చింతం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.. బిజెపి నేతల ఆరోపణలు అవాస్తవం.. డీసీసీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్

**మంథని, మే 28 (ప్రజాతీర్పు)**



రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని పెద్దపల్లి డీసీసీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ పేర్కొన్నారు. రైతు భరోసా పర్యటనలో భాగంగా మంథనిలో పర్యటించిన బిజెపి నాయకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా తమ ఉనికిని చాటుకోవడం కోసం బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. మంథని నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, సాగునీరు అందుబాటులో ఉంచుతూ ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించడంతో పాటు అదనంగా రూపాయలు 500 బోనస్ అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా కురిసే అకాల వర్షాలతో తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయాలు బిజెపి నాయకులకు తెలియకపోవడం విచారకరమన్నారు. రైతులకు సౌకర్యంగా గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అక్కడక్కడ ఉన్న చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపించడం సరికాదన్నారు. బిజెపి నాయకులు ఎన్నడూ రైతుల పక్షాన నిలబడి మాట్లాడలేదని, రైతులను ఆదుకున్న చరిత్ర కూడా లేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని బదనాం చేయడం మానుకోవాలని బిజెపి నేతలకు సూచించారు.

## బీజేవైఎం నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు

- ( చెంగిచెర్ల బీజేవైఎం నాయకుడు గండిపల్లి ఆశిష్)
- పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలి.

**బోడుప్పల్ సర్కిల్, మే 28 ( ప్రజాతీర్పు )**



భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) నూతన రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు కార్యనిర్వాహక సభ్యులకు చెంగిచెర్ల బీజేవైఎం నాయకుడు గండిపల్లి ఆశిష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ నాయకత్వం చేపట్టిన ఈ నియామకాలు యువశక్తికి మరింత ఉత్సాహాన్ని నింపనున్నాయని ఆయన పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, యువత సమస్యల పరిష్కారంలో మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో నూతన కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత లక్ష్యంగా నూతన కమిటీ సమిష్టిగా పనిచేసి పార్టీకి మరింత బలం చేకూర్చాలని గండిపల్లి ఆశిష్ ఆకాంక్షించారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**రామగిరి, మే-28(ప్రజాతీర్పు)**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అర్జీ త్రీ ఏరియా ఓసీ--టు లో ఈపీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న షాజీ పాల్ తన పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాజీ పాల్ మాట్లాడుతూ.. జీవితంలో మనం పొందినదానిలో కొంతైనా సమాజానికి తిరిగి ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పేదవారికి సహాయం చేసే అవకాశం కల్పించిన లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. షాజీ పాల్ గతంలో ఆర్మీలో దేశ సేవ చేసి, అనంతరం సింగరేణిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమని అన్నారు. ఈ నెలలో సింగరేణి ఉద్యోగం నుంచి విరమణ పొందుతున్న సందర్భంలో కూడా సమాజ సేవను మరవకుండా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ మర్రి శరణ్య ద్వారా పేద కుటుంబానికి సహాయం చేయాలని ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. సేవా భావం ఉన్న వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ డా. శరణ్య యాదవ్, జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి క్లబ్ ప్రధాన కార్యదర్శి మీసాల సత్యనారాయణ, క్లబ్ నూతన సభ్యురాలు పట్నం వసుంధర, వార్డు సభ్యురాలు చిట్టెంపెల్లి భాగ్యలక్ష్మి, కొట్టే స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓడెడ్ గ్రామంలో తాగునీటి సంక్షోభం వెంటనే పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ డిమాండ్

**ముత్తారం, మే 28 (ప్రజాతీర్పు)**



మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం ఓడెడ్ గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల కారణంగా తాగునీటి పైప్‌లైన్ ధ్వంసమై గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి వెల్లడించారు. మానేరు నుంచి గ్రామానికి వచ్చే తాగునీటి పైప్‌లైన్‌ను ఈ నెల 26న హైవే పనుల కోసం గుంత తవ్వే సమయంలో తొలగించడంతో గ్రామంలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఘటనపై హైవే అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికి ఎవరు అందుబాటులోకి రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వేసవి తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య మరింత తీవ్రమైందన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ధ్వంసమైన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి గ్రామానికి నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని ఆమె కోరారు.

## బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి లో వైద్య నిపుణుల, సిబ్బంది నియామకానికి చర్యలు

- త్వరలో సింగరేణి వ్యాప్తంగా 32 మంది వైద్యులకు, 175 సిబ్బంది నియామకానికి చర్యలు
- సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 28**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి అన్నివిధాల కృషి చేస్తున్నట్లు సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి బెల్లంపల్లి సింగరేణి ఏరియాఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులు,క్యాజ్ వాలిటీ ల లో తనిఖీ చేశారు. ఆతర్వాత వైద్యులు, సిబ్బంది తో సమావేశం లో సీఎంవో మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే బెల్లంపల్లి ఆసుపత్రి లో వైద్య నిపుణులను, తగు సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తున్నట్లు సీఎంవో స్పష్టం చేశారు.సింగరేణి కార్మికుల, వారి కుటుంబాల సౌకర్యార్థం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కాడ్యాలజీ క్యాట్ లాక్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి నుంచి భూపాలపల్లి వరకు గల కార్మికులు,వారికుటుంబాలు మొత్తం 1.80 లక్షల మందికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. సింగరేణి లో కాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది పోస్టులు భర్తీ చేసేందుకు సింగరేణి సంస్థ నిర్ణయం తీసుకుందాన్నారు.దీంతో 32 మంది వైద్యులను175 మంది పోస్టులు భర్తీ చేసేందుకు ఇప్పటికే ఇంటర్వ్యూలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు.కార్మిక సంఘాల అభ్యర్థన మేరకు త్వరలో నియామకాలు చెపట్టనున్నట్లు సీఎంవో స్పష్టం చేశారు.బెల్లంపల్లి కి ప్రతి నెల లో ఆరుగురు వైద్య నిపుణులు వారానికి ఒక రోజు క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు.త్వరలో గుండె, కంటి వైద్య నిపుణులను ఇక్కడికి వచ్చి నెలలో రెండు రోజులు క్యాంపు నిర్వహించి కార్మికులకు, వారి కుటుంబా లకు వైద్య చికిత్సలు అందజే స్తారని సీఎంవో,వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డీవైసీఎం వో పాండు రంగ చారీ పాల్గొన్నారు.

## మిడిదొడ్డి గ్రామంలో సంతరాజు చెరువు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**సిద్దిపేట మే 28 (ప్రజా తీర్పు ప్రతినిధి )**



మిడిదొడ్డి గ్రామంలో ఉన్న సంత రాజు చెరువు కింద ఉన్న కాలువ నుండి కొంతమంది రైతులకు నీరు వచ్చేది కానీ కొంతమంది అక్రమంగా ఆకాలువను ఆక్రమించుకొని సదును చేసుకుం టున్నారు. మిగితా రైతు లకు నీరు రావడం లేదు అని బాధితుడు కొమురయ్య మాటల్లాడుతూ ఇంత వరకు మండలం లో ఉన్న పైఅధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదు కావున జిల్లా అధికారులు స్పందించి అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకొని మాకు ఆ కాలువ గుండా నీరు వచ్చే విధంగా తిరిగి పునరావృతం చేయాలని అన్నారు



## రామకృష్ణాపూర్‌లో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 27**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి బంగారుపూసల త్రాడు దొంగతనానికి గురైంది.ఈ ఘటనకు సంబంధించి నల్లాల రాయమల్లక్క భర్త లింగయ్య,వయస్సు 66 సంవత్సరాలు, గృహిణి,నివాసం: శ్రీనివాస్‌నగర్, రామకృష్ణాపూర్ అనే మహిళ 26.05.2026 రోజున రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో, తాను మరియు తన భర్త లింగయ్య 25.05.2026న మధ్యాహ్న సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని దొంగలు తన మెడలో ఉన్న బంగారు పూసల త్రాడును దొంగిలించి వెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ సంఘటనపై సమాచారం అందుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితులు గజ్జి శ్యామ్ తండ్రి బక్కయ్య,వయస్సు 38 సంవత్సరాలు, కులం:యాదవ్, వృత్తి: టెంట్ హౌస్ కార్మికుడు,నివాసం: శ్రీనివాస్‌నగర్, రామకృష్ణాపూర్ మరియు గజ్జి రమ అలియాస్ ఐలక్క, భర్త: శ్యామ్, వయస్సు 35 సంవత్సరాలు,కులం: యాదవ్,వృత్తి: గృహిణి, నివాసం: శ్రీనివాస్‌నగర్, రామకృష్ణాపూర్ అని గుర్తించారు.దొంగిలించిన సొత్తును అమ్మేందుకు మంచిర్యాలకు వెళ్లేందుకు సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆటోస్టాండ్ వద్దకు వచ్చిన నిందితులను రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ మరియు సిబ్బంది బుధవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుంచి దొంగిలించిన బంగారు పూసల త్రాడును స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్ మాట్లాడుతూ, నిందితులు జల్సాలకు అలవాటు పడి ఆర్థిక ఇబ్బందుల కారణంగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, మరియు పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ వారికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగానికి, భక్తిశ్రద్ధలకు ప్రతీక బక్రీద్

- ఈద్గాల వద్ద ముస్లింల నమాజ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) మే 28:**



త్యాగానికి,భక్తి శ్రద్ధలు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పర్వదినాన్ని జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞను శిరసావహిస్తూ తన కుమారుడిని సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడిన మహోన్నత ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎండపల్లి మండలంలోని గుల్లకోట, అంబారిపేట, పాతగూడూర్, వెల్గటూర్ మండలంలోని శాఖాపూర్, జగదేవ్ పేట గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని నమాజ్ చేశారు. దేశ ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు, సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు బక్రీద్ పర్వదిన విశిష్టతను వివరిస్తూ త్యాగనిరతి, దయ, కరుణ, సేవాభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడుస్తూ సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని తెలిపారు. బక్రీద్ ఖుర్బానీ సందర్భంగా మత సామరస్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో గోవధను పూర్తిగా నిషేధించి భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పారు.ఈద్గాల వద్ద నమాజ్ అనంతరం ముస్లింలంతా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ వేడుకల్లో ఉమ్మడి వెల్గటూర్ మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, మహ్మద్ సలీం, ఇమామ్ మసూద్ అహ్మద్, సదర్ సాహెబ్‌తో, ఎండి జహంగీర్, ఎండి. మహమ్మద్ , సెఫిక్, రఫిక్, అజ్జు లతో పాటు ముస్లిం మత పెద్దలు ఫకీరోద్దీన్, రఫీ, తాజ్, అనీఫ్, అల్లీ సాబ్, నసీరుద్దీన్, అబ్దుల్లా, హాఫీజ్, రహీం, సయ్యద్ హైదర్, సాదుల్లా, ముస్తఫా, శుక్రోద్దీన్, అప్సర్, నసర్, నసీర్, బాబర్, అసీఫ్, రషీద్, జానీ, ముబారక్, పాషా, అజహరుద్దీన్, అమ్జాత్, హుస్సేన్, దస్తగిరి, షరీఫ్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ సర్కిల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం

- డిల్లీ గులాంలకు.. హైదరాబాద్ గులాబికి చాలా తేడా ఉంది.
- మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి.
- కార్యకర్త జోలికొస్తే ఊరుకోం.. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే: 70 ఎం ఎం సినిమా చూపిస్తాం!
- బోడుప్పల్ బి ఆర్ ఎస్ సమావేశంలో మేడ్చల్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి.



**బోడుప్పల్ సర్కిల్, మే 28 ( ప్రజాతీర్పు )**

మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్‌లో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, చామకూర మహేందర్ రెడ్డి హాజరై, బూత్ కమిటీ సభ్యులకు నూతన డిజిటల్ సభ్యత్వ నమోదు మరియు సర్ (ఓటర్ల జాబితా సవరణ) అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో అధికారం కోల్పోవడం తాత్కాలికమేనని, విపక్షంలో ఉండే ఈ సమయం పార్టీ అంతర్గత బలాన్ని పెంచుకోవడానికి ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఢిల్లీ కేంద్రంగా నడిచే కాంగ్రెస్, బీజేపీల కంటే.. తెలంగాణ ప్రయోజనాల కోసం హైదరాబాద్ నుంచే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ పోరాడే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, 6 గ్యారెంటీలు, 420 హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సోషల్ మీడియా ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే "సోషల్ మీడియా వారియర్స్" తయారుచేయడమే లక్ష్యమని తెలిపారు. యువతను ఆకర్షించేందుకు డిజిటల్ సభ్యత్వ నమోదు కీలకమని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరే ప్రతి కార్యకర్తకు ఇది సాధారణ రాజకీయ పోరాటం కాదని, తెలంగాణ పునర్నిర్మాణంలో రెండో దశ ఉద్యమమనే భావన కల్పించాలని నాయకులు పిలుపునిచ్చారు. నాయకత్వం క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ తన పూర్వ వైభవాన్ని చాటుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో కార్యకర్తలకు ఆర్థిక భరోసా కంటే ఆత్మగౌరవ భరోసా, రాజకీయ రక్షణ చాలా ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్తులో 70ఎం ఎం సినిమా చూపిస్తామని, రానున్న రోజుల్లో 'ఢీ అంటే ఢీ' అనే విధంగా తలపడతామని హెచ్చరించారు. బాధితులకు లీగల్ సెల్ ద్వారా తక్షణ ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, స్థానిక నేతలు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీను, బోడుప్పల్ నాయకులు కొత్త రవి గౌడ్, సామల సందీప్ రెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, కాటిపల్లి రాంచంద్రరెడ్డి, బండారం శ్రీధర్ గౌడ్, రమేష్ యాదవ్, మీసాల కృష్ణ, అలీం, రవికుమార్, ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, బాలమల్లేష్, నాగేశ్వర్ గౌడ్, బొమ్మక్ విశ్వనాథం, రాసాల మహేష్ యాదవ్, ఉప్పరి విజయ్, కీర్తన్, మాజీ ఎంపీటీసీ లు, నాయకులు, బూత్కమిటీసభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నకు తగ్గ తమ్ముడు - ప్రజల గుండెల్లో కోరం సురేందర్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి ) మే 28**



టేకులపల్లి :ప్రజా సమస్యలపై గళమెత్తిన టేకులపల్లి నేత కోరం సురేందర్ – "ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నాడు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సోదరుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ టేకులపల్లి మండలంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అన్నకు తగ్గ తమ్ముడిగా రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న ఆయన, యువతకు అపద్భాడావుడిలాగా భరోసా కలిగిస్తున్నారు. గ్రామ సర్పంచ్ స్థాయినుండి జిల్లానాయకుడిదాక పెదప్రజల ప్రక్షాన అండగాఉండి . అనేక సనస్యలను పరిష్కారం. చూపారు మంత్రి పొంగులేటి మెచ్చిన మనిషి: తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రివర్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం సురేందర్ పనితీరుపై సంపూర్ణ నమ్మకం, విశ్వాసం వ్యక్తం చేశారు. కష్టపడే నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. ప్రజల నాయకుడు: స్థాయిని కాకుండా మనిషిని చూసి అన్నా, తమ్ముడు, అక్కా, చెల్లి అంటూ బంధుత్వంతో పలకరించే మనస్తత్వం సురేందర్ సొంతం. ఆయన కుటుంబం సైతం ఇంటికి వెళ్లిన వారికి మర్యాదలో ఎక్కడా లోటు రానివ్వదు. వారసత్వ ఆస్తులు లేవు, వ్యాపారాలు లేవు. ఒక సాధారణ నిరుపేద జీవితాన్ని గడిపిన ఆయన నేడు జిల్లాలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. నమ్ముకున్నవారికోసం ఎంతదాక అయినా వెళతాడు ఎవరినైనా ఎదురిస్తాడు .ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో టేకులపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలోపరుగులు పెట్టిస్తున్నాడు కోరం సురేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులుఅభివృద్ధికి కేరాఫ్: టేకులపల్లి మండలంలో ఆయన పర్యటించని గ్రామాలు లేవు. ఆయన చేయని అభివృద్ధి అనేది లేదు. సీసీ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, సైడ్ కాలువలు వంటి అనేక నిర్మాణాలు ఆయన కృషితో ఫలించాయి. ఏదైనా సమస్య ఉన్న గ్రామాన్ని ఆయన సందర్శించాడంటే ఆ పని పూర్తి అయినట్టే అనే నమ్మకాన్ని ప్రజల్లో నింపారు. స్వయంగా వెళ్లి వాకబు చేసే నేత: సాధారణంగా ప్రజలు వారి సమస్య నేరుగా చెప్పినా చేస్తారో లేదో అనే ఈ రోజుల్లో, స్వయంగా సురేందర్ వారి వద్దకు వెళ్లి "సమస్యలను నా దృష్టికి తీసుకురండి. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో వాటిని నేను పరిష్కరిస్తాను" అని చెప్పే ఏకైక నాయకుడు ఆయన. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు, అశుభాకార్యలకు పిలుపు అందితే తప్పకుండా హాజరవుతారు. ప్రజల ఆకాంక్ష: ఇలాంటి గొప్ప నాయకుడికి టేకులపల్లి మండల ప్రజలు, నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరుకుంటున్నారు. సురేందర్ మార్క్ పాలిటిక్స్ పట్టుదల, ధైర్యం, కష్టపడే తత్వం నమ్ముకున్నోళ్ల కోసం ఎంతదాకైనా సమస్య చెప్పకముందే స్పందన పిలిస్తే పలికే మనిషి రాబోయే రోజుల్లో కోరం సురేందర్ సేవలు జిల్లా స్థాయిలో విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే టీచర్లు పారదర్శకంగా ఉండాలి

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల

**హుస్నాబాద్ మే28 ప్రజా తీర్పు**



ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుకోవడానికి ప్రభుత్వం నుండి ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్న ప్రైవేటు పాఠశాలలకే విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు మొగ్గు చూపుతున్నారు? ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు యూనిఫామ్స్,టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్కూల్ గ్రౌండ్, ఉద్యోగ పరీక్షలలో బెన్ఫిట్ మార్క్స్ ఇవన్నీ సదుపాయాలు కల్పించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు ఆకర్షితులు కావడం లేదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్ ప్రశ్నించారు. కొంతమంది తల్లిదండ్రులను అడిగితే వారు చెప్పిన సమాధానం ఏమిటంటే.. ప్రభుత్వ టీచర్ల పిల్లలు వారు ప్రభుత్వ స్కూల్లో ఎందుకు చేర్పించడం లేదు అని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వ స్కూళ్లలో వాతావరణం ఆసాంఘిక కార్యక్రమాలు అనగా సిగరెట్ తాగడం కావచ్చు,గంజాయి సేవించడం కావచ్చు, లైంగిక వేధింపులు ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా? పాఠశాల విద్యను సరైన నాణ్యత బోధించే విషయంలో ఏదైనా లోపము ఉన్నదా? మరి ఎందుకు వాళ్లు వారి పిల్లలను చేర్పించడం లేదని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అడగడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలలో న్యాయం ఉంది. మరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనయ్యే అవకాశం ఏమైనా ఉన్నదా? ఇంత అభద్రతా భావం ఎందుకు ఏర్పడుతుంది. ఇట్టి విషయంలో ప్రభుత్వంలో ఉన్న త శాఖ అధికారులు, మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా బాధ్యత వహించకపోవడం వల్ల నిరుపేద, పేద కుటుంబాలు కూడా ప్రైవేటు స్కూల్లో వైపే మొగ్గు చూపుతున్నాయి. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలను చేర్పించాలని తెల్లారి లేచి ప్రభుత్వ ఉపాధ్యాయులు,వాడవాడకు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. కానీ వారి యొక్క పిల్లలు చదువుకొనుట విషయంలో మాత్రం 90 శాతం ప్రైవేటు స్కూలు వైపు మొగ్గు చూపుతున్నారు. ఇట్టి విషయంలో అందరూ పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తేనే ప్రభుత్వ స్కూలు మనుగడ సాధిస్తాయి. ప్రభుత్వం కూడా ఇట్టి విషయంలో తీవ్రస్థాయిలో ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ స్కూల్లో చదివించే విధంగా మార్గదర్శకంగా ఉండాలని బీఎస్పీ పక్షాన డిమాండ్ చేశారు.

## అకాల వర్షాలతో రైతుల ఆందోళన.. యార్డులను సందర్శించిన బీజేపీ నేతలు

**ఖానాపూర్, మే 28 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ మండలాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గోస – బీజేపీ భరోసా కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించిన బీజేపీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉదయం కడెం మరియు ఖానాపూర్ మార్కెట్ యార్డులను సందర్శించిన నాయకులు రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం,మొక్కజొన్నను రక్షించుకునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా రోజుల తరబడి మార్కెట్ యార్డుల్లోనే ఉండాల్సి వస్తోందని రైతులు తమ గోడును నాయకుల ముందు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై తప్పుదారి పట్టించే ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని చెబుతున్న ప్రభుత్వం,మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యం కుప్పలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం



వెంటనే స్పందించి, కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటల రాజేందర్, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్, పైడి రాకేష్ రెడ్డి, సూర్యనారాయణ, కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్యతో పాటు బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, కార్యదర్శి మదేరే శ్రీనివాస్,ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్, కౌన్సిలర్లు సింధుజ ప్రకాష్ గౌడ్, సత్యవతి,గుమ్ముల అశోక్,పట్టణ ప్రధాన కార్యదర్శి కాశవేని రమేష్, మండల అధ్యక్షుడు ఉపేందర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "బోడుప్పల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు.

### పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్, కాంగ్రెస్ నేత కొత్త కిషోర్ గౌడ్".

**బోడుప్పల్, మే 28 ( ప్రజాతీర్పు )**

బక్రీద్ పర్వదినం సందర్భంగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, మస్జిద్-ఏ-కుతుబ్షాహీ అలంగిర్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యకూబ్ నివాసంలో ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, మానవత్వానికి ప్రతీక. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ,సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందించే పండుగలు మరింత బలమైన సామాజిక బంధాలను ఏర్పరుస్తాయని అన్నారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సీసా వెంకటేష్ గౌడ్, సుమన్ నాయక్, బోడుప్పల్ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బీరప్ప, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి,ఖాదర్, సమీ, బోలెష్,జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

### ముస్లిం సోదరులకు త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీక బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా)

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 28**



గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకుని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముస్లిం సోదరీ సోదరీమణులకు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు..తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. . అల్లా ఆశీస్సులతో ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరారు.



## బాధితులకు అండగా ఉంటాం.. గాలివాన ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

**ఖానాపూర్, మే 28 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. మొదట కడెం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న వివో భవన నిర్మాణానికి,కడెం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ఖానాపూర్ మండలంలో గాలివాన బీభత్సానికి నష్టపోయిన గోడలపంపు, శ్రీరామ్ నగర్, కొత్తపేట ప్రాంతాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోయి ఇబ్బంది పడుతున్న బాధితులను పరామర్శించి,వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసరాల నిమిత్తం బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే, అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ వేడుకలు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 28**

మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన ముధోల్ లో గురువారం ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి, ఈద్గా, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆతర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా స్వార్థం, ద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

# కటింగ్ పేరుతో అక్రమ వసూళ్లు.?.. స్పందించని అధికారులు

- మిల్లర్ల దోపిడీని అరికట్టాలి
- భారతీయ కిసాన్ సంగ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణు

**హుస్నాబాద్ మే 28 ప్రజా తీర్పు**



క్వింటాలకు ఐదు కిలోల తరుగు, ప్రతి ట్రాక్టర్‌కు ఐదు బస్తాల కటింగ్, ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా చూపిస్తూ రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకొని సంబంధిత మిల్లులను అధికారులు సీజ్ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.రైతులకు నిజంగా న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, వెంటనే మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, అలాగే గ్రామాల వారీగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో రైతులకు జరిగిన అన్యాయంపై రెవెన్యూ శాఖ, గ్రామ కార్యదర్శుల ద్వారా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మిల్లర్ల ముందు నష్టపోయిన రైతులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి మిల్లర్ల దోపిడీని అరికట్టాలని, రైతులకు అన్యాయం జరుగుతోందని పలుమార్లు రెవెన్యూ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతంలో ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా మార్చి రైతులను తీవ్రంగా నష్టపరిచారని అన్నారు. మిల్లర్ల యజమానులు వడ్లను దించుకునే ముందు బస్తాల కటింగ్ పేరుతో అక్రమ వసూళ్లు చేశారని, అలాగే మిల్లుల్లో ఉన్న వే బ్రిడ్జ్‌ల వద్ద ప్రతి ట్రాక్టర్‌కు రూ.100 చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు ఈ దోపిడీపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రైతులు పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు మిల్లర్లపై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ఎంతమంది రైతులకు అన్యాయం జరిగిందో వివరాలు సేకరించి, మిల్లర్లు ఒక్కో రైతు వద్ద నుండి ఎన్ని బస్తాలు తరుగు పేరుతో తీసుకున్నారో నివేదిక తెప్పించుకోని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో వీలినం చేయాలి

- టిఎంయూ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంపీ రెడ్డి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఎంయూ నూతన కమిటీ ఎన్నిక
- జిల్లా కార్యదర్శిగా అధ్యక్షులుగా ఏవిఆర్ రెడ్డి, జిపి సింగ్.

**హుస్నాబాద్ మే 28 ప్రజా తీర్పు**



ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వెంటనే విలినం ప్రక్రియ డేట్ ను జూన్ 2న ప్రకటించాలని టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఎంపీ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ కార్మికులలో గందరగోళాన్ని సృష్టించేలా ఉన్నాయని ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు తర్వాత నిర్వహించాలని ముందు విలీన ప్రక్రియ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఆర్టీసీ కార్మికుల ప్రధానమైన డిమాండ్ విలీనం దీనిని పరిగణలో తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆయన అన్నారు.ఈ మేరకు టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి టిఎంయు రాష్ట్రజాయింట్ సెక్రటరిగా మరియు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా ఎంపీ రెడ్డిని నియమిస్తూ అధికారిక ఉత్తరలు జారీ చేశారు.అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజియన్ కార్యదర్శిగా ఏవిఆర్ రెడ్డిని మరియు అధ్యక్షులుగా జీ పి సింగ్ మరియు రాష్ట్ర సి వి పి గా కె.ఎస్.రెడ్డి ని నియమించినట్లు ఆయన తెలిపారు.టీఎంయూ కార్మికుల పక్షాన రాజీలేని పోరాటం చేస్తూ పనిచేస్తామని వారు అన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం

- కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టోర్నమెంట్
- విజేతలకు వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు ఎండపల్లి) మే 28 :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్-1 లో భాగంగా గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ ప్రదీప్ -11 వర్సెస్ రాము 11 మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో ప్రదీప్ -11 జట్టు అద్భుతమైన విజయాన్ని అందుకొని మొదటి బహుమతి గెలుచుకున్నారు. రెండవ బహుమతి( రన్నర్ ఆఫ్ ద మ్యాచ్) రాము -11 జట్టు అందుకున్నారు. ఈ టోర్నమెంట్ కు చివరి రోజైన గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి వెల్గటూర్ మండల ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరకంగా దారుఢ్యం పెంపొందించబడతాయని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో, ఉద్యోగాల్లో రాణించి, తమ తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అలాగే యువతను సన్మార్గంలో ఉంచడం కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ని ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ ప్రముఖులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

- రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 28(ప్రజాతీర్పు ):**



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, నిల్వలను వెంటనే గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు తీరును, నిల్వల పరిస్థితిని, రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, ఇంకా ఎంత కొనుగోలు చేయాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యపు సంచులను ఎప్పటికప్పుడు గోదాములకు, రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లారీల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. రైస్ మిల్లుల సామర్థ్యం, ఇప్పటివరకు దిగుమతి అయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే వాహనాలు నిలిచిపోకుండా వెంట వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేసి తిరిగి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అవసరమైతే అదనపు హమాలీలను నియమించుకోవాలని మిల్లుల నిర్వాహకులకు తెలిపారు. అలాగే మిల్లుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేసి గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ధాన్యం నిల్వలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గడువులోగా నిల్వలను గోదాములకు తరలించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ధాన్యం మెట్రిక్ టన్నుల వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పెంచికల్‌పాడు గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ తెలియజేయడంతో అక్కడ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, కుంటాల తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో అల్లాడి వనజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు
- స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధిమే 28(ప్రజాతీర్పు ):**

జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాలలో గురువారం బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్వయంగా ప్రార్థనా స్థలాలను సందర్శిస్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు.నిర్మల్ పట్టణంలో ప్రార్థనలు ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ చిన్నారులని, ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ( అడ్మిన్) ఉపేందర్ రెడ్డి,నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, సాయి కుమార్, రవీందర్ నాయక్,గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, అజయ్,కిరణ్ ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్ ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

# "ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి"

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**(చంద్రశేఖర్ బీర్పూర్ ప్రజా తీర్పు) మే 28**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన యువ రైతు నాయకులు ఆడెపు తిరుపతి మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా వాతావరణంలో వస్తున్న మార్పులు, అకాల వర్షాల నేపథ్యంలో బీర్పూర్ మండల రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యల పైన రైతుల పక్షాన నినాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ఆలస్యాన్ని తక్షణమే నివారించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని బీర్పూర్ మండల రైతుల తరపున అధికారులను డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. కేంద్రాల్లో సకాలంలో గన్నీ సంచులు, లారీలు, మరియు హమాలీలను సమకూర్చకపోవడం వల్ల రైతులు ధాన్యం రాశుల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వరి ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు కొనుగోలు రసీదును (తక్ పట్టీ) తప్పనిసరిగా అందించాలనీ,తాలు, తప్పు పేరిట తరుగు తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి, రంగు మారడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు, తరుగు లేకుండా ఈ ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలనీ మరింత ఆలస్యం చేస్తే మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, అధికార యంత్రాంగానికి తగిన ఆదేశాలు జారీ చేసి బీర్పూర్ మండల రైతాంగాన్ని ఆదుకోవాలని బీర్పూర్ మండల రైతంగం తరపున యువ రైతు నాయకులు తిరుపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రేమను పంచండి.. స్వార్థాన్ని వీడండి

- భక్తి శ్రద్ధలతో బక్రీద్
- హజ్రత్ ఇబ్రహీం.. ఇస్మాయిల్ ల త్యాగాలను స్మరించండి
- మహమ్మద్ ప్రవక్త త్యాగాలను ఆశయాల కనుగుణంగా జీవించండి
- సాలెహ్ నగర్ ఈద్గాహ్ లో ముస్లింలను ఉద్దేశించి ప్రసంగించిన ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 28**



" లబ్బయిక్ అల్లాహుమ్మ లబ్బయిక్ లాశరీక లక లబ్బయిక్ ఇన్నల్ హంద, వల్ నీమత లకవల్ ముల్క్..లాశరీక లక్, అల్లాహు అక్బర్.. లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హంద్ " నినాదాలతో వీధులు, మజీదులు, ఈద్గాలు మారుమోగాయి. ఈదు ఉల్ అజ్హ వేడుక సందర్భంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శనివారం బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ముస్లీం సోదరులతో ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి. సామూహిక ప్రార్థనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు. కరీంనగర్ లోని రేకుర్తి సాలెహ్ నగర్, చింతకుంట వద్ద ముస్లీం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రార్థనలో పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలన్నీ వర్క్ షాపు మైదానంలో పార్కింగ్ ఏర్పాటుచేశారు. ఎస్సారార్ కళా శాల నుంచి ఈద్గా వరకు వాహనాలను అనుమతించకుండా పర్యవేక్షించారు. బైపాస్ రోడ్డులో అహ్మద్ ఈద్గా, నగరంలోని వన్ టౌన్ పురాతన ఈద్గాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు ముస్లిం సమాజం పక్షాన ముఫ్తి ఫియాస్ కృతజ్ఞతలు తెలిపారు. సాలెహ్ నగర్ ఈద్గా వద్ద సదర్ ఖాజీ మస్బత్ షా ఖాన్ నమాజ్ చేయించగా, మత పెద్ద ఈద్గా ఖతీబ్ ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ సందేశాన్ని అందించారు. ఈదుల్ అజ్హ పర్వ దినాన్ని ముస్లీం సోదరులు ఘనంగా జిల్లావ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో పండుగ ఈద్ నమాజు ఆచరించారు. కొందరు ముస్లీంసోదరులు తమ సమీప ముస్లిమేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా, పాయసం వడ్డించివారితో ఆనందం పంచుకున్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజరత్ ఇస్మాయిల్ అలైహి సలాంలా త్యాగనిరతికి గొప్ప చిహ్నమే ఈ బక్రీద్ పండుగని చెప్పారు. అల్లాహ్ ప్రియ ప్రవక్తలైన వీరు త్యాగం చేసి, ఐదువేల సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ వారి త్యాగస్మృతికి గుర్తుగా బక్రీద్ పండుగను నిర్వహించుకోవడం నేటికీ ఆనవాయితీగా వస్తుందన్నారు. భయపెట్టిస్తే భయపడడానికి ముస్లింలు పిరికి వాళ్ళు కాదని, దేశంలో రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను చట్టానికి లోబడి ఉండి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని కరుడుగట్టిన అతివాద సంస్థలు బక్రీద్ నెల రాగానే ఆకాశశీ ఊడి పడ్డట్టు అనవసరమైన రాద్ధాంతాన్ని చేస్తున్నాయని విమర్శించారు. ముస్లింల రక్తంలో భయం లేదన్నారు. భారతదేశం ఏఒక్కరి సొత్తు కాదని, ఇది ప్రజాస్వామ్యయుత దేశమని, ఇక్కడ అన్ని కులాలు, మతాలు విభిన్న సంస్కృతుల మేలవింపు ఉందని భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్య మని, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ సంస్కృతి ఉందని గుర్తు చేశారు. హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, ఇస్మాయిల్ సలాంలా త్యాగాలను స్మరించుకోవాలని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లం ఆశయాలకు అనుగుణంగా ప్రతి ముస్లిం జీవించాలని కోరారు. దేశాన్ని సుమారు 900 సంవత్సరాలకు పైచిలుకు ముస్లిం రాజులు పరిపాలించినప్పటికీ ఇక్కడి భూమిని వనరులను ఇక్కడి ఆస్తులను ఎక్కడికో ఎత్తుకెళ్లలేదని ఎవరు దోపిడీ చేయలేదని వాళ్లంతా ఇక్కడే పాలించబడి ఈ భూమిపైనే మరణించారని గుర్తు చేశారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలను టార్గెట్ చేస్తూ అణగదొక్కాలని కుట్రలను కుతంత్రాలను సమర్థవంతంగా ముస్లింలందరూ ఏకతాటిపైకి వచ్చి ఎదుర్కోవాలన్నారు. దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన ఆంగ్లేయులు దేశాన్ని దోపిడీ చేశారని ఈ దేశం కోసం ఆంగ్లేయులతో అలుపెరగని పోరాటం చేసి ముస్లింలు ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. దోపిడీ చేసిన ఆంగ్లేయుల గురించి ఎవరు మాట్లాడారని దేశం గర్వించదగ్గ పనులు చేసిన ముస్లింలను మాత్రం ఆడిపోసుకోవడం అలవాటైపోయింది అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎంతోమంది నియంత పాలకులను ఇస్లాం ధర్మాన్ని పాటించే ముస్లింలు భరించారని, కొన్ని సందరర్భాలలో తమ అస్తిత్వాన్ని నిలుపుకునేందుకు ఇస్లాం ప్రియ ప్రవక్తలు అలుపెరుగని పోరాటాలు చేశారని, తద్వారా ఇస్లాం గెలిచి నిలిచిందన్నారు. ఒక వర్గపు జీవన సంస్కృతి విధానాలను ఇతర ధర్మాలపై రుద్దుతామంటే కుదరదని, కొందరు ఇతరులను కవ్వించడానికి అప్పుడప్పుడు మన సహనానికి పరీక్ష పెడుతుంటారని కాసేపు సహనంతో పరీక్షను ఎదురుకోక తప్పదని, సహనం ఓపిక నశించిన తర్వాత జవాబు ఖచ్చితంగా దానికి అదే దొరుకుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ జీవించే హక్కు వారి ధర్మాల కనుగుణంగా ఉంటుందన్నారు. పోరాటాలు చేయడం ప్రాణాలను అర్పించడం చరిత్రలో ముస్లింలకు కొత్తేమీ కాదని ఇది ప్రవక్తల కాలం నుండి అనాదిగా వస్తున్నదే అని చెప్పారు ముస్లింలు ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఆందోళన చెందవద్దని అసలే భయపడవద్దని మనతో ఎవరూ లేకున్నా మన దైవం అల్లా మనతో ఎప్పటికీ ఉంటాడని నమ్మకాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇతరులు భయపెట్టిస్తే భయంతో బ్రతకడశీ ముస్లింల రక్తంలోనే ఉండదన్నారు. ప్రళయ దినం వరకు ఎన్నో విషమ పరీక్షలు ముస్లింలపై వస్తాయని వాటిని ఎదుర్కొని నిలిచినప్పుడే, అల్లాహ్ దృష్టిలో, ముస్లింల జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఈద్గా పీఆర్వో మహమ్మద్ రఫీ, అహ్మద్ హిఫ్జి, మాజీ కార్పొరేటర్ అరిఫ్ అహ్మద్, ముకరంపుర కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, వాజిద్ అలీఖాన్, కాంగ్రెస్ నాయకులు ఆమెర్, బిఆర్ఎస్ నేత కృష్ణ గౌడ్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లపై కోటి ఆశలతో అర్హుల ఎదురుచూపు

(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 28




నిర్మల్ జిల్లాలో కొత్త పెన్షన్ లపై జోరుగా ప్రచారం జరుగుతుండడంతో ఒక్కసారిగా ఆశలు చిగురించాయి.వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళల పెన్షన్ల కోసం జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో దరఖాస్తులు వెలువడుతున్నాయి. పంచాయతీలు మండల కార్యాలయాలు,సేవా కేంద్రాల వద్ద ఉదయం నుంచి ప్రజలు క్యూలో నిలబడుతూ కనిపిస్తున్నారు. గత కొన్ని ఏళ్ళుగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న పలువురు ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా అవకాశం ఇస్తుందని ఆశతో దరఖాస్తులను సమర్పించేందుకు పరుగులు పెడుతున్నారు.ఒకవైపు ప్రజలు కొత్త పెన్షన్ల కోసం మీసేవ కేంద్రాల్లో అప్లై చేసుకుంటూ ఆశగా ఎదురు చూస్తుండగా.మరోవైపు అధికారులు మాత్రం ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక నోటిఫికేషన్ లేదా స్పష్టమైన మార్గదర్శకాలు రాలేదని చెబుతున్నారు.దీంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది.గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు,మహిళలు, వికలాంగులు, అవసరమైన పత్రాలు తీసుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతుండగా.కొన్ని చోట్ల రద్దీ కారణంగా గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాలో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని. అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు అర్హుల ఎంపిక లో పూర్తి పారదర్శకత పాటిస్తామని అధికారులు చెబుతుండగా. ఎవరికి అవకాశం దక్కుతుంది అన్న అంశం ఇప్పుడు గ్రామస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.

**మీసేవ కేంద్రాల్లో ఫుల్ రష్..**

కొత్త పెన్షన్లు దరఖాస్తులు ప్రచారం లైనప్పటి నుంచి జిల్లాలోని మీసేవ కేంద్రాలుజనం తో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజామున నుంచి ప్రజలు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఆదాయ ధృవపత్రాలు వైద్య పత్రాలతో కేంద్రాలకు చేరుకుంటున్నారు.ముఖ్యంగా వృద్ధా పెన్షన్ కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నట్లు తెలుస్తోంది.కేంద్రాలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూడా ప్రజల సమాచారం కోసం ఆరా తీస్తున్నారు.కొన్నిచోట్ల సర్వర్లు స్లోగా పనిచేయడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. అయినప్పటికీ కొత్త పెన్షన్ వస్తుందని ఆశతో ప్రజలు ఉత్సాహంగా దరఖాస్తులు సమర్పిస్తున్నారు. జిల్లాలో భారీగా దరఖాస్తులు.. నిర్మల్ జిల్లాలో ఇప్పటికే వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలోని ముఖ్యంగా ముధోల్ నియోజవర్గం లోని తానూర్, లోకేశ్వరం, కుబీర్, బాసర, భైంసా, కుంటాల,ముధోల్, తదితర మండలాల్లో పెన్షన్ల కోసం ఎక్కువ స్పందన కనిపిస్తున్నట్లుతెలుస్తోంది. ముఖ్యంగా వృద్ధాప్య,వితంతు పెన్షన్ల కోసం మహిళలు పెద్ద సంఖ్యలోదరఖాస్తుచేసుకుంటున్నారు.వికలాంగుల నుంచి కూడా భారీగా అప్లికేషన్లు వస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.కొన్ని గ్రామాల్లో అర్హుల జాబితా పై ఇప్పటికే, చర్చలుమొదలయ్యాయని, సమాచారం.ఒకవైపు కొత్త పెన్షన్ల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు సమర్పించుండగా.మరోవైపు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక నోటిఫికేషన్ లేదా స్పష్టమైన మార్గదర్శకాలు,రాకపోవడంతో జిల్లాలో గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొత్త పెన్షన్ నిజంగా మంజూరు అవుతాయా? ప్రస్తుతం దరఖాస్తుల తీసుకున్న పరిస్థితి ఏంటి? గతంలో అప్లై చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందా..? ఇప్పటికే పెండింగ్లో ఉన్న అప్లికేషన్లకు ముందుగా అవకాశం ఇస్తారా..? అని అనేక ప్రశ్నలు ప్రజల్లో చర్చ నీవేషంగామారాయి. గ్రామపంచాయతీలు, మండల కార్యాలయాలు,మీసేవ కేంద్రాల వద్ద ప్రజలు అధికారులను,కోరుతున్నప్పటికీ స్పష్టమైన సమాచారం అందకపోవడంతో మరింత అయోమయం నెలకొంది.కొత్త పెన్షన్ వస్తుందని ఆశతో అవసరమైన పత్రాలు సేకరించి తిరుగుతుండగా..ఈ కారిక ప్రకటన లేకపోవడంతో వారిలో ఆందోళన పెంచుతోంది.

**ఇంకా స్పష్టత లేదు ..**

ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు కొత్త పెన్షన్లపై అధికారికంగా ఎటువంటి నోటిఫికేషన్ లేదా స్పష్టమైన మార్గదర్శకాలు అందలేదు.ఏ టువంటి వదంతులు నమ్మవద్దు,అనిఅన్నారు.గతంలో పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి అప్లికేషన్లు ఇప్పటికే పెద్ద సంఖ్యలో పెండింగ్లోఉన్నాయి.అదేవిధంగా ప్రతి వారం ప్రజావాణిలో కొత్తదరఖాస్తులువస్తున్నాయి.ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చిన తర్వాతే తదుపరి ప్రక్రియపై స్పష్టత వస్తుంది అని డి ఆర్డి ఏ పిడి జిల్లా అధికారి విజయలక్ష్మి పేర్కొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )

వెల్జిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లకోమటి శంకర్ తల్లి ఎల్లవ్వ మరియు సోషల్ మీడియా కన్వీనర్ సుధగొని రవీందర్ గౌడ్ తండ్రి మీనయ్య ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈకార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాజీ ఎంపీపీలు పూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య, , ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండా వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, బొల్లారం పరుశురాములు, వేములవాడ రమణాచారి, సోనవేని పర్శరాములు, వేములవాడ శివ, వంగపల్లి నవీన్ రెడ్డి, గొల్ల కోమటి బాలయ్య, సోనవేని ఎల్లయ్య, సోమిరెడ్డి అనిల్ రెడ్డి, కుమ్మరి ప్రశాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా క్యారగారి శ్రీధర్ నియామకం -- నేతల సన్మానాలు

(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే28



రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా క్యారగారి శ్రీధర్ నియమితులైన సందర్భంగా, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్)ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు శ్రీధర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయన పదవిలో ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.అలాగే టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంని కలుసుకుని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఎంసీ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్,కాంగ్రెస్ నాయకులు మధారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిఐటియు డిమాండ్

(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 28

గార్ల. :కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.తెలంగాణ హాల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో ఈనెల 30న జనగామలో నిర్వహించనున్న అ సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం ఆల్ హమాలీ కార్మికులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ హమాలీలకు ఫీఎఫ్, ఈఎస్ ఐ, ప్రమాద బీమా, పింఛన తదితర సౌకర్యాలతో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ సంస్థల్లో ఎగుమతి, దిగుమతి పనులు చేస్తున్న హమాలీలను 4వ త రగతి ఉద్యోగులుగా గుర్తించాలని,50 సంవత్సరాలు నిండిన హమాలీలకు కనీస పెన్షన్ రూ.6000 నిర్ణయించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో హమాలి సంఘం నాయకులు అంబటి వీరాస్వామి,మల్లయ్య, ప్రవీణ్, సర్వర్,కోటయ్య, రమేష్, సాయి, నవీన్, విజయ్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## వరి కొయ్యలను నిప్పు పెట్టి పోగ మంటల్లో చిక్కుకుని రైతు మృతి

(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 28



తాళ్లపల్లి గ్రామంలో పొలంలో వరి కొయ్యకాళ్లకు నిప్పు పెట్టి కాల్చుతున్న క్రమంలో పొగ మంటలు అధికమై అందులో చిక్కుకుని ఊపిరి ఆడకపోవడంతో ఎలుక నారాయణ (60) మృతి చెందిన ఘటన కుటుంబంలో విశాదం చోటు చేసుకుంది ఈ ఘటన పలువురు రైతులను దిగ్భ్రాంతికి గురించేసింది వ్యవసాయ శాఖ వాళ్ళు వరికొయ్య కాళ్ళను కాల్చడం వలన భూమిలోని సారం తగ్గుతందని మరియూ పొగలో మంటల్లో చిక్కుకుంటే ప్రాణాలు పోతాయని పదే పదే వారిస్తూ హెచ్చరికలు జరిచేస్తున్న ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని ఇకనైనా వరికొయ్యలను కాల్చడం మానుకోవాలని సూచిస్తున్నారు.

# రజకుల ఆత్మగౌరవంపై ఎమ్మెల్యే పేరుతో దాడి

- బొడ్డుపల్లి రమేష్
- స్వార్థ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరిక

(దుర్గం నగేష్, ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 28:




జిల్లా కేంద్రంలోని రజకుల భూమి వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కీర్తిస్తూ ఏర్పాటు చేసిన విజ్జన్ననగర్ బోర్డు యావత్ రజక సమాజాన్ని అవమానించడమేనని మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ మండిపడ్డారు. తెలంగాణ పోరాట యోధురాలు, వీరవనిత చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాల్సిన చోట రాజకీయ నాయకుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కొందరు స్వలాభం కోసం కుల రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మెప్పు కోసం కాంగ్రెస్ ముసుగులో ఉన్న కొందరు నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం రజక జాతిని వాడుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఎమ్మెల్యే భజన చేయాలనుకుంటే ఇతర మార్గాలు ఎన్నుకోవచ్చని, కానీ రజక జాతి పేరును వాడుకునే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రజకులకు 100 ఇందిరమ్మ ఇళ్లు, దోబీఘాట్ నిర్మాణం వంటి హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే, అధికారంలోకి వచ్చిన తర్వాత రజకులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు రజకుల భూమిపై బోర్డులు ఏర్పాటు చేస్తూ రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రజక సంఘం నిర్వహించే బోనాల జాతరలకు వెండి కిరీటాలు, ఆభరణాలు సమర్పించడం, పేద రజకులకు పుస్తెమట్టెలు, బియ్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మపై గౌరవంతో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, నిలువెత్తు విగ్రహ ప్రతిష్ఠాపనకు కూడా ఆయన సుముఖంగా ఉన్నారని తెలిపారు. రజక సమాజాన్ని తక్కువ అంచనా వేసి కబళించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే పేరుతో ఉన్న అనధికారిక బోర్డులను వెంటనే తొలగించి, చిట్యాల ఐలమ్మ పేరుతో నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఓ పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.



## గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న భద్రాద్రి జాయింట్ కలెక్టర్

- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జేసీ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 28 (ప్రజా తీర్పు )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ గురువారం తన కుటుంబ సభ్యులతో కలిసి అశ్వారావుపేట సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా పేరుగాంచిన మంగమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న జేసీ దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జేసీ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, క్షేత్ర ప్రాముఖ్యత గురించి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, భక్తులకు కల్పిస్తున్న కనీస వసతులు, సౌకర్యాలపై అధికారులను ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, (జీపీఓ) వెంకటేశ్వరావు, వీఆర్ఏలు రాము, విజయ్‌తో పాటు స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## డైరెక్టర్ వేణు ఉడుగుల చేతుల మీదుగా కామెర పద్మకు గానకళా ప్రతిభ పురస్కారం

గోదావరిఖని, మే 28 ,(ప్రజా తీర్పు):

రామగుండం మండలం జనగామ గ్రామానికి చెందిన ఫోక్ సింగర్, నటి కామెర పద్మకు గానకళా ప్రతిభ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని భాస్కర ఆడిటోరియంలో ప్లానెట్ డీ డాన్స్ స్టూడియో అధినేత డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్ (చంటి మాస్టర్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీలు, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 'రాజీవ్ వెడ్స్ రాంబాయి' దర్శకుడు సాయిలు కాంపాతి, 'వైఖరి' చిత్రం దర్శకుడు అభిలాష్ రెడ్డి, పద్మశ్రీ పురస్కార గ్రహీత మొగులయ్య హాజరయ్యారు. ప్రముఖ సినీ దర్శకుడు వేణు ఉడుగుల చేతుల మీదుగా ఫోక్ సింగర్, నటి కామెర పద్మకు గానకళా ప్రతిభ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్లానెట్ డీ డాన్స్ స్టూడియో అధినేత డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తమ సంస్థ 13వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి నృత్య పోటీలు, అవార్డుల వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి, నాట్య ప్రతిభ టాలెంట్ అవార్డు గ్రహీత కామెర పద్మకు దర్శకులు మరియు తన తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.



## సింగరేణి సీఎండీకి ఐఎన్‌టీయూసీ ఘన స్వాగతం

గోదావరిఖని ,మే 28,( ప్రజాతీర్పు):

రామగుండం పర్యటనకు విచ్చేసిన సింగరేణి చైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఐఏఎస్‌కు ఐఎన్‌టీయూసీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో దాదాపు 200 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రామగుండం వచ్చిన సందర్భంగా ఆర్‌జీ-2 రెస్క్యూ స్టేషన్ వద్ద పూలమాలలతో స్వాగతం పలికి, కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైద్య బోర్డు నిర్వహణలో పారదర్శకత కల్పించాలని, మారుపేర్ల మార్పు సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల సౌకర్యాలపై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్‌జీ-2 ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, ప్రధాన కార్యదర్శులు వికాస్ కుమార్ యాదవ్, అక్రమ్, ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రధాన నిర్వహణ కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు దాస్, సదానందం, కోట రవీంద్ర రెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, భూమయ్య, కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శులు రాజేందర్, పోచయ్య పాల్గొన్నారు.

అలాగే కేంద్ర నాయకులు గడ్డం తిరుపతి, సలిగామా మల్లేష్, నవీన్, మంద రమేష్, జక్కుల దామోదర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, కొంగర రవీందర్, కిషన్ నాయక్, అవినాష్, మల్లికార్జున్, ఉయ్యాల కుమారస్వామి, రామారావు, ఆంజనేయులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు పాల్గొని కార్మికుల ఐక్యతను చాటిచెప్పారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020